# మెట్రో ఈవినింగ్స్

ఎడిటర్ : దేవరకొండ కాళిదాస్

రూ.6/-

Estd : 1998, RNI No.68319/98

గోల్కొండ TV

హైదరాబాద్,మంగళవారం,
మే 26, 2026
పేజీలు : 8+4
సంపుటి: 28,సంచిక:300

Published from Hyderabad | http://epaper.metroevenings.com | Metro Evenings Telugu Daily

మంగళవారం, తేది:26-05-2026 శ్రీ పరాభవ నామ సంవత్సరం,అధిక జ్యేష్ఠ మాసం,ఉత్తరాయణం-వసంత రుతువు,బహుళ పక్షం,దశమి,ఉత్తర,వర్జ్యం,ప.3.36 ల 5.15


## ఒక్క టైర్ పేలితే.. ఇంత విధ్వంసమా?



నిజామాబాద్ (మెట్రోన్యూస్): నిజామాబాద్ (డి) ఇందల్వాయి(ఎం) చంద్రన్నపల్లిలో నేషనల్ హైవే-44పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ టైరు పేలి సడన్ గా ఆగిపోవ డంతో వెనుక వస్తున్న 7 కార్లు, 3 లారీలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. పలు వాహనాలు పూర్తిగా ధ్వంసమై రోడ్డు పక్కన పడిపోయాయి. పలువురికి తీవ్ర గాయాలవగా ఆసుపత్రికి తరలించారు. ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని పోలీసులు తెలిపారు.

# తెలంగాణ మహిళలు దేశానికే ఆదర్శం

### భవిష్యత్తులో మహిళా సంఘాలకే ధాన్యం సేకరణ బాధ్యత

### త్వరలో మిల్లులు, గోడౌన్లు, లాజిస్టిక్ హబ్,సూపర్ బజార్ల ఏర్పాటు

### ఒకేరోజు 8 వేల ఇందిరా స్త్రీ శక్తి భవనాల నిర్మాణం

### సచివాలయం నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ (మెట్రో న్యూస్): ధాన్యం కొనుగోలు, నిల్వ, మిల్లింగ్ వ్యవస్థలో మహిళా సంఘాల పాత్ర పెరగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిప్రకటించారు. మహిళా సంఘాలే వడ్లు కొనుగోలు చేసి, బియ్యం ప్రభుత్వానికి అందించేలా ముమ్ముందు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆడబిడ్డలు ప్రతి గింజకు జవాబుదారులుగా ఉంటారని, వారి చేతుల్లోకి ఈ వ్యవస్థ వెళ్తే పారదర్శకత, బాధ్యత మరింత పెరుగుతుందన్నారు. మహిళా సంఘాలు ఇకపై చిన్నచిన్న ఉపాధి కార్యక్రమాలకే పరిమితం కాకుండా పెద్ద వ్యాపారాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. రైస్ మిల్లులు, మండల స్థాయిలో గోదాములు, లాజిస్టిక్ పార్కులు నిర్మించుకోవాలని సూచించారు. వాటికి అవసరమైన చోట భూములను కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. అవసరమైతే 100 ఎకరాల వరకు భూములు ఇవ్వడానికి సిద్ధమని సీఎం అన్నారు. సోమవారం సచివాలయం వేదికగా రాష్ట్రంలో నిర్మిస్తున్న 8 వేల ఇందిరా గాంధీ క్మ శక్తి భవనాల నిర్మాణానికి ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మహిళా శక్తిని దేశానికి ఆదర్శంగా నిలబెట్టడమే ప్రజా ప్రభుత్వ సంకల్పమని అన్నారు. 'మహిళలు ఆర్థికంగా నిలబడితే కుటుంబం నిలబడుతుంది, కుటుంబం నిలబడితే గ్రామం బలపడుతుంది, గ్రామం బలపడితే తెలంగాణ అభివృద్ధి చెందుతుంది.. అన్నారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. నినిఇకపై మహిళా సంఘాలతో మహిళా శక్తి సూపర్ బజార్లు కార్పొరేట్ తరహాలో ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.




## మెట్రో రైల్‌కు రూ.13,600 కోట్ల రుణాలకు రీఫైనాన్స్


### ఐఆర్ఎఫ్‌సీతో కుదిరిన ఒప్పందం

ఢిల్లీ (మెట్రో న్యూస్): హైదరాబాద్ మెట్రో రైల్‌కు ఆర్థిక పుష్టి కలిగించేందుకు, భారీ రుణాలను తగ్గించేందుకు, ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్‌తో కీలక ఒప్పందం కుదిరింది. మెట్రోపై ఉన్న సుమారు రూ. 13,600 కోట్ల భారీ రుణాన్ని 20 ఏళ్ల కాలపరిమితితో రీఫైనాన్స్ చేసేందుకు ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ ముందుకు వచ్చింది. సోమవారం ఢిల్లీలో రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ సీఎండీ మనోజ్‌కుమార్ దూబే, తెలంగాణ సీఎస్ కె.రామకృష్ణారావు సమక్షంలో ఈ మేరకు ఒప్పందం జరిగింది. తాజా ఒప్పందం ద్వారా మెట్రోపై రుణ భారం తగ్గడమే కాకుండా హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణ పనులకు ఆర్థిక వెసులుబాటు లభించనుంది.




## రోళ్లు పగిలే రోహిణి కార్తె ప్రారంభం

హైదరాబాద్ (మెట్రోన్యూస్): తెలుగు పంచాంగం ప్రకారం నేటి (మే 25) నుంచి అత్యంత శక్తిమంతమైన 'రోహిణి కార్తె' ప్రారంభమైంది. జూన్ 7 వరకు కొనసాగే ఈ కాలంలో ఎండల తీవ్రత గరిష్ఠ స్థాయికి చేరుకుంటుందని, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని వైద్య, వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. తీవ్రమైన ఎండల వల్ల ఉష్ణోగ్రతలు అమాంతం పెరిగి, వడగాలులు, ఉక్కపోత తీవ్రరూపం దాలుస్తాయి. ఈ కాలంలో శరీరంలోని నీటి శాతం వేగంగా తగ్గిపోయి డీహైడ్రేషన్, వడదెబ్బ, తీవ్ర అలసట వంటి ముప్పులు పొంచి ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండ ప్రభావం అత్యధికంగా ఉంటుంది.



## బీభత్సం సృష్టించిన ఈదురు గాలులు

హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షం
ఘట్‌కేసర్‌లో వడగళ్ళ వర్షం
మార్కెట్ యార్డులు, ధాన్యం సేకరణ కేంద్రాల్లో తడిచిన ధాన్యం
కూలిన భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు

హైదరాబాద్ సహా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. రాజధాని నగరంలోని వనస్థలిపురం, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట తదితర ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. జనగామ జిల్లా నర్మెట్ట మండలంలో భారీగా వచ్చిన ఈదురుగాలులకు ఇళ్లపై రేకులు ఎగిరిపోయాయి. భారీ వృలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి.ఘట్‌కేసర్‌లో వడగళ్ల వర్షం కురిసింది. మెదక్, సూర్యాపేట జిల్లాల్లోనూ వర్షం కురవడంతో ఎండల తీవ్రతకు ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. మెదక్ పట్టణంలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. మెదక్ సహా పలు ప్రాంతాల్లో మార్కెట్ యార్డులు, ధాన్యం సేకరణ కేంద్రాల్లో బస్తాలు తడవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎబోలాపై నడ్డా ఉన్నతస్థాయి సమీక్ష



దిల్లీ: ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వైరస్ వేగంగావిస్తరిస్తున్న నేపథ్యంలో భారత్ అప్రమత్త మైంది. ఎబోలాను అంతర్జాతీయ స్థాయిలో ఆందోళనకరమైన పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీగా డబ్ల్యూహెచ్వో ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వం నిఘా పెంచింది. ఈ క్రమంలోనే సీనియర్ అధికారులతో కేంద్ర వైద్యారోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. దేశంలో ఇప్పటి వరకు ఒక్క ఎబోలా కేసు కూడా నమోదు కాలేదని ఈ సందర్భంగా ఓ ప్రకటనలో వెల్లడించారు. వైరస్ వ్యాప్తిని నివారించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.దేశంలోని ఎయిర్‌పోర్టులు, సీ పోర్టులు, సరిహద్దుల్లో ఎబోలా (స్క్రీనింగ్కు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి సూచించారు.

### వాత తప్పదా?

## మరో రూ.20 పెరగనున్న లీటర్ పెట్రోల్?

హైదరాబాద్ (మెట్రో న్యూస్): ఇంధన ధరలు ఇప్పటికే నాలుగు సార్లు పెరిగాయి. లీటరుపై దాదాపు రూ.7.38 వరకు భారం పడింది. ఈ పెంపు ఇంతటితో ఆగదని సమాచారం. చమురు సంస్థల నష్టాల నేపథ్యంలో ధరలు మరింత పెంచక తప్పదని ఆర్థిక నిపుణులు అంటున్నారు.

## కేంద్రం 30 శాతం పంట కూడా కొనడం లేదు

హైదరాబాద్ (మెట్రో న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సీపీఎం బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. సోమవారం సచివాలయంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ నేతృత్వంలోని సీపీఎం నేతలు సీఎంను కలిసి కనీస వేతనాల సవరణ చట్టం తీసుకురావడంపై ధన్యవాదాలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పి. సుదర్శన్, జ్యోతి, నున్నా నాగేశ్వరరావు, మల్లు లక్ష్మి , సామినేని స్వరాజ్యం , ఎం. గోపాలరావులు హాజరయ్యారు. రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఎం నేతలతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్ల విషయంలో కేంద్రం వైఖరిని తప్పుబట్టారు. కేంద్రం మద్దతు ధరలు ప్రకటించినప్పటికీ గింజ కొనడం లేదన్నారు. పండిన పంటలో 30 శాతం కూడా సేకరించడం లేదన్నారు. పంట కొనుగోలు పైన కేంద్రాన్ని ప్రశ్నించాలన్నారు. రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తున్నాం.



సీపీఎం నాయకులతో సీఎం

### రాష్ట్రపతి భవన్‌లో 113 మందికి

## పద్మ అవార్డుల ప్రధానోత్సవం





దేశంలోని అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన పద్మ అవార్డుల ప్రదానోత్సవం 2026 సోమవారం నాడు ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో వైభవంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు ఈ పురస్కారాలను అందజేశారు. ఈ ఏడాదికి గాను కేంద్ర ప్రభుత్వం మొత్తం 131 మందిని పద్మ పురస్కారాలకు ఎంపిక చేయగా, తొలి విడతలో భాగంగా 66 మందికి అవార్డులను ప్రదానం చేశారు.ఈ ఏడాది దేశ రెండవ అత్యున్నత పురస్కారమైన పద్మ విభూషణ్‌ను ఐదుగురికి ప్రకటించగా, తొలి విడత కార్యక్రమంలో భాగంగా ఇద్దరికి ప్రదానం చేశారు. బాలీవుడ్ దిగ్గజ నటుడు, హీ-మ్యాన్‌గా పేరుగాంచిన స్వర్గీయ ధర్మేంద్రకు మరణానంతరం ఈ పురస్కారాన్ని ప్రకటించారు. ఆయన భార్య, ప్రముఖ నటి హేమమాలిని రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించారు. ఈ సమయంలో ఆమె కుమార్తె అహనా దేవల్ కూడా వెంట ఉన్నారు. భర్త తరపున పురస్కారం అందుకుంటూ హేమమాలిని భావోద్వేగానికి గురయ్యారు. షోలే, చుప్కే చుప్కే వంటి ఎన్నో మరపురాని చిత్రాలతో భారతీయ సినిమాపై చెరగని ముద్ర వేసిన ధర్మేంద్ర, 2025 నవంబర్‌లో 89 ఏళ్ల వయసులో కన్నుమూశారు.

# బీజేపీ మోసపూరిత యాత్ర కాంగ్రెస్







హైదరాబాద్ (మెట్రో న్యూస్ ): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలతో సామాన్య ప్రజల నడ్డి విరుస్తూ, ప్రజల అసలు సమస్యల నుండి దృష్టి మళ్లించేందుకు "రైతు ఘోస బీజేపీ భరోసా" పేరుతో బస్సు యాత్రలు చేపట్టడం పూర్తిగా రాజకీయ డ్రామాగా రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిలు తెలిపారు.సోమవారం వారు విడివిడిగా మీడియా తో మాట్లాడారు.నిజంగా తెలంగాణ రైతులపై ప్రేమ ఉంటే ముందుగా పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు రోజురోజుకు పెరుగుతున్న ఇంధన ధరల ప్రభావంతో రైతులపై సాగు వ్యయం భారీగా పెరిగింది. ట్రాక్టర్లు, మోటార్లు, రవాణా ఖర్చులు అన్నీ పెరిగి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.రైతు సంక్షేమం గురించి మాట్లాడుతున్న బీజేపీ నేతలు ఈ అంశంపై ఒక్క మాట కూడా మాట్లాడటం లేదన్నారు తెలంగాణ రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడంలో కూడా కేంద్ర ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యంలో బాయిల్డ్ రైస్ సాంక్షన్ చేయడంలో, లేవీ రైస్‌కు అనుమతులు ఇవ్వడంలో కేంద్రం సహకరించడం లేదని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మొత్తం ధా న్యాన్ని కొనుగోలు చేయాలని పదేపదే కోరినా కేంద్రం నిర్లక్ష్య వైఖరి అవలంబి స్తోందన్నారు. కేంద్ర ప్రభు త్వం కేవలం 53.73 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొను గోలుకు మాత్రమే అనుమతి ఇచ్చిందని తెలంగాణ ప్రభుత్వం రైతు లకు ఇబ్బందులు కలగకుం డా 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా ముం దుకు సాగుతోందని తెలిపారు. వ్యవసాయ చట్టాలపేరుతో దేశవ్యా ప్తంగా రైతులను ఇబ్బందులకు గురిచేసి, 700 మందికి పైగా రైతులప్రాణాలు పోయే పరిస్థితి తీసుకొచ్చిన బీజేపీ ఇప్పుడు రైతులకు భరోసా ఇస్తామని చెప్పడంనమ్మశక్యం కాదన్నారు.

## ఏసీబీకి చిక్కిన ఇరిగేషన్ డీఈ



హన్మకొండ (మెట్రో న్యూస్ ): లంచం తీసుకుంటూ ఓ అధికారి అవి నీతి నిరోధక శాఖకు చిక్కారు.లంచం డబ్బును ఆయన తన ఇంట్లో తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. జనగామ జిల్లా పాలకుర్తి లో ఇరిగేశన్ డీఈగా శ్రీకాంత్ పని చేస్తున్నారు. శాఖలో పని చేసిన బిల్లుల కోసం పెద్ద వంగర మండలానికి చెందిన ఓ వ్యక్తి డీ ఈ శ్రీకాంత్‌ను ఆశ్రయించాడు. దాంతో ఆయన బిల్లుల మంజూరు కోసం రూపాయలు 50వేలు డిమాండ్ చేశాడు. దాంతో ఆ వ్యక్తి ఏసీబీని ఆశ్రయించాడు.దాంతో ఏసీబీ అధికారులు వల పన్నారు. డిమాండ్ చేసిన 50వేల రూపాయలను డీఈ శ్రీకాంత్ తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.కేసు నమోదు చేసుకొని ఏసీబీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## చివరి ధాన్యం గింజను కొనే వరకు రైతులకు అండగా ఉంటాం

### - ఎమ్మెల్సీ మల్క కొమురయ్య



హైదరాబాద్ (మెట్రో న్యూస్ ): చివరి ధాన్యం గింజ కోనేవరకు రైతులకు బీజేపీ అండగా ఉంటుందని టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య తెలిపారు. సోమవారం చేపట్టిన రైతు గోస, బీజేపీ భరోసా కార్యక్రమంలో టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య పాల్గొని మాట్లాడారు. పార్టీ స్టేట్ ప్రెసిడెంట్ రాంచందర్ రావు బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి సోమవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్లలో క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు, అక్కడి ఇబ్బందులను ఎమ్మెల్సీ మల్క కొమరయ్య పరిశీలించారు.స్థానిక రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులను ఎమ్మెల్సీ కొమరయ్య అడిగి తెలుసు కున్నారు. సరిపడా గొనె సంచులు, దారాలు, ఇవ్వడం లేదని, హమాలీ కూలీలకు కూడా తమ నుంచే డబ్బులు వసులు చేస్తున్నారనితమ గోడును రైతులు వెళ్ళబోసు కున్నారు. మూడు రోజుల వరకు ప్రతి రైతును కలుస్తాం, సమస్యలు తెలుసుకుంటామన్నారు కల్లాలోని ధాన్యం కొనేవరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని రైతులకు అండగా ఉంటామని ఎమ్మెల్సీ కొమరయ్య తెలిపారు.

## పంటల మార్పిడి పై తుది నివేదిక :సిద్ధం చేస్తున్న రైతు కమిషన్



హైదరాబాద్, (మెట్రో న్యూస్ ): తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ కార్యాలయంలో రాష్ట్రంలో పంటల మార్పిడి విధానం, భవిష్యత్ వ్యవసాయ ప్రణాళికలు మరియు రైతుల ఆదాయాభివృద్ధికి సం బంధించిన తుది నివేదిక రూపొందించే అంశంపై వివిధ రంగాల నిపు ణులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.రాష్ట్రంలో ప్రస్తుతం సాగవుతున్న పంటల విధానం, నీటి లభ్యత, భూసార పరిస్థితులు, మార్కెట్ డిమాండ్, రైతుల ఆర్థిక స్థితి తదితర అంశాలను సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా పంటల మార్పిడి ద్వారా రైతుల ఆదాయం పెంపు, నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, భూసార పరిరక్షణ, వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ విధానాలను రూపొందించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.అదేవిధంగా ఉద్యాన పంటల విస్తరణ, మిల్లెట్లు మరియు పప్పు దినుసుల సాగును ప్రోత్సహించడం, రైతు లకు మార్కెట్ ఆధారిత పంటలపై అవగాహన కల్పించడం, విలువ ఆధారిత వ్యవసాయ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి విషయాలపై నిపు ణులు పలు సూచనలు చేశారు. గ్రామీణ స్థాయిలో రైతులకు శిక్షణ కార్యక్ర మాలు నిర్వహించడం, సాగు ఖర్చులను తగ్గించే సాంకేతిక పద్ధతులను ప్రోత్సహించడం, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ విధానా లను రూపకల్పన చేయడం అవసరమని అభిప్రాయపడ్డారు.రైతు కమిషన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు అజేయ కల్లం, వి. నాగిరెడ్డి, పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకట్ రెడ్డి, రిటైర్డ్ అదనపు వ్యవసాయ సంచాలకులు నారాయణరావు, మాజీ వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ పి. రాఘవరెడ్డి, జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ బి. కృపాకర్ రెడ్డి హాజరై సూచనలు అందించారు.

## ఫీజు రియంబర్సెంట్ పై స్పష్టత ఇవ్వాలి :జాజుల



హైదరాబాద్ (మెట్రో న్యూస్ ): ఫీజుల రియంబర్స్మెంట్ పథక అమలుపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత లేకుండానే ఈనెల 27వ తేదీ నుండి కౌన్సిలింగ్‌లు చేపడుతుందని, పాత పద్ధతి ప్రకారమే ఫీజుల రియంబర్స్మెంట్‌ను అమలు చేస్తామని ప్రకటించిన తర్వాతనే కౌన్సిలింగ్‌లు చేపట్టాలని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత నాలుగు సంవత్సరాలుగా ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్నీ నీరుగార్చే విధంగా వ్యహరిస్తుందని, కోర్టులలో ఫీజుల స్కీమ్‌ని బలహీనపరిచే విధంగా వాదనలు వినిపించడంతో, విద్యార్థుల కొద్ది నేరుగా ప్రైవేటు కళాశాలలు ఫీజులు వసూలు చేసుకోవచ్చని తీర్పు ఇచ్చిందని, అదేవిధంగా ఇకనుండి ఫీజుల రియంబర్స్మెంట్ నిధులను కళాశాల ఖాతాలకు కాకుండా విద్యార్థుల ఖాతాలకే ఫీజుల నిధులు జమ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ ఏడుని తీసుకువచ్చిందని, ఈ జీవోను హైకోర్టు నిలుపుదల చేసిందన్నారు ఇలాంటి గందరగోళ పరిస్థితులలో ఫీజుల రియంబర్స్మెంట్ స్కీము అమలుపై సందిగ్ధం ఏర్పడినప్పటికీ ఇవేమీ పరిగణలోకి తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరానికి ఉన్నత విద్య, సాంకేతిక విద్య లలో అడ్మిషన్ల కొరకు నిర్వహించే వివిధ కౌన్సిలింగ్‌లు చేపట్టాలని ఇప్పటికే తేదీలు ప్రకటించదాన్నారు, ఈదుల రియంబర్స్మెంట్ పై ప్రభుత్వం పాత పద్ధతిలో అమలు చేస్తామని ప్రకటించిన తర్వాతే కౌన్సిలింగ్‌లు చేపట్టాలని లేనిపక్షంలో కౌన్సిలింగ్‌లను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు ఫీజుల రియంబర్స్మెంట్ అంశంపై రేపు హైదరాబాద్‌లో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు నిర్వహిస్తున్నామని, ఈ సమావేశంలో ప్రభుత్వం పై ఒత్తిడి పెంచడానికి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## పోలీస్ ప్రధాన కార్యాలయంలో డిజిపి సివి ఆనంద్ విస్తృత తనిఖీలు



హైదరాబాద్, (మెట్రో న్యూస్ ): రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సివి ఆనంద్ సోమవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. కార్యాలయంలోని అన్ని విభాగాలను ఆయన స్వయంగా పరిశీలించారు. దాదాపు మూడు గంటల పాటు సాగిన ఈ తనిఖీల్లో డిజిపి అధికారులకు, సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.కార్యాల యంలోని అన్ని విభాగాలు అత్యంత పరిశుభ్రంగా ఉండాలని, విధి నిర్వహణలో మరింత సమర్థతను చాటాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఆఫీస్ రూపురేఖలు మార్చేలా గోడలు, అల్మారాలు, టేబుళ్లకు ఒకే విధమైన రంగులు వేయించాలని సూచించారు. కార్యాలయంలో ఎక్కడపడితే అక్కడ ఫైళ్లను ఉంచకుండా, తక్షణమే వాటిని రికార్డు రూమ్‌కు తరలించాలని స్పష్టం చేశారు. అలాగే కాన్ఫరెన్స్ హాల్, ట్రైనింగ్ హాల్ సహా ఇతర గదులను మరింత విశాలంగా మార్చేందుకు వీలుగా పునర్నిర్మాణం చేయాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీల్లో డిజిపి సివి ఆనంద్ వెంట పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. లా అండ్ ఆర్డర్ డీజీ మహేష్ ఎమ్. భగవత్, ఆర్గనైజేషన్, హోంగార్డ్ డీజీ స్వాతి లక్రా, టెక్నికల్ సర్వీసెస్ డి జీ వి.వి. శ్రీనివాసరావు, సీఐడీ డీజీ చారు సిన్హా, ఐజీలు చంద్రశేఖర్ రెడ్డి, గజరావు భూపాల్ తదితరులు తమ తమ విభాగాల పనితీరు, ప్రస్తు తం కొనసాగుతున్న కార్యకలాపాలను డీజీపీ సీవీ ఆనంద్‌కు వివరించారు.

## గెలిస్తే గ్రేటర్‌లో 24 గంటల నీటి సరఫరా

### - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్ (మెట్రో న్యూస్): బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి తిరిగి వచ్చిన తర్వాత హైదరాబాద్ నగరంలో 24 గంటల తాగునీటిని ప్రతి ఇంటికి సరఫరా చేస్తామని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. 24 గంటల విద్యుత్ సరఫరా చేసినట్టుగానే... నగరంలో ప్రతి ఇంటికి 24 గంటల సురక్షిత తాగునీరు అందించే బాధ్యత తాను తీసుకుంటానని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో కనీసం కరెంట్ సరఫరా నీటి సరఫరా చేయలేని దుస్థితి ఉండేదనినీటి కోసం కరెంటు కోసం ధర్నాలు నిరసన కార్యక్రమాలు జరిగేవని గుర్తుచేశారు. కూకట్‌పల్లిలో సోమవారం జరిగిన పార్టీ శ్రేణుల సమావేశంలో స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ ఓట్ల సవరణ కార్యక్రమం పైన కేటీఆర్ ఒక ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, కాంగ్రెస్, బిజెపి నమోదు చేసిన దొంగ ఓట్ల పైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని కేటీఆర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దీంతోపాటు ఏ ఒక్కరి ఓటు కూడా పోకుండా పార్టీ శ్రేణులు ప్రజలకు అండగా ఉండాలని కోరారు. దీనికోసం ప్రతి బూత్ నుంచి తగిన ప్రణాళికతో ముందుకు పోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ పాలన గురించి అవగాహన ఉన్న కారణంతోనే హైదరాబాద్ నగర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు ఇవ్వలేదని కేటీఆర్ గుర్తుచేశారు. ఈసారి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం డిజిటల్ రూపంలోనే నిర్వహించబోతున్నదని సభ్యత్వ నమోదుకు సంబంధించిన.. కార్యక్రమం, కమిటీల ఏర్పాటు దాదాపు 50 నుంచి 60 రోజుల పాటు కొనసాగుతుందని కేటీఆర్ వివరించారు.

## పంట వ్యర్థాలు కాల్చొద్దు రైతులకు వ్యవసాయ శాఖ సంచాలకులు గోపి విజ్ఞప్తి



హైదరాబాద్ (మెట్రో న్యూస్ ): రాష్ట్రంలో ఈ యాసంగి సీజన్‌లో రికార్డు స్థాయిలో వరి పంట సాగు జరిగిన నేపథ్యంలో ప్రస్తుతం వరి కోతలు దాదాపు పూర్తయ్యాయి. రాబోయే వానాకాల పంటల సాగు కోసం రైతులు భూములను సిద్ధం చేసుకుంటున్న తరుణంలో గత పంటకు సంబంధించిన అవశేషాలను తొలగించేందుకు అత్యంత సులభమైన మార్గంగా పంట వ్యర్థాలను కాల్చివేయడం జరుగుతున్నదని వ్యవసాయ శాఖ గమనించింది. అయితే పంట అవశేషాలను కాల్చ డం వల్ల రైతులకు లాభాల కంటే అధిక నష్టాలు కలుగుతున్నాయని వ్యవసాయ శాఖ స్పష్టం చేసిం ది. పంట వ్యర్థాల దహనం వల్ల నేలలోని సేంద్రి య కర్బనం పదార్థం దెబ్బతినడంతో పాటు నత్ర జని, భాస్వరం, పొటాష్ వంటి ప్రధాన పోషకాలతో పాటు సూక్ష్మ పోషకాలు కూడా నశిస్తాయి. దీని ప్రభావంతో భూసారం తగ్గి, భవిష్యత్‌లో రసాయన ఎరువులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడు తుంది. అదే విధంగా పంట వ్యర్థాల దహనం వల్ల గాలి కాలుష్యం పెరగడం, ప్రజల ఆరోగ్య సమ స్యలు తలెత్తడం జరుగుతుంది. ముఖ్యంగా వేసవి కాలంలో మంటలు వేగంగా వ్యాపించి ఆస్తి నష్టం తో పాటు ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం ఉం దని అధికారులు హెచ్చరించారు.ఇటీవల భూపా లపల్లి జిల్లాకు చెందిన రైతులు చాగర్ల చంద్రమౌళి, భాగ్యమ్మలు పంట వ్యర్థాలు కాల్చే క్రమంలో ప్రమా దవశాత్తు మృతి చెందిన ఘటన తీవ్ర విచారం కలిగించిందని తెలిపారు.ఈ ఘటన నేపథ్యంలో సంబంధిత జిల్లా వ్యవసాయ అధికారులతో పాటు కింది స్థాయి సిబ్బందికి మెమోలు జారీ చేయడం జరిగిందని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతంకాకుండామరింత విస్తృతంగా రైతు లకు అవగాహన కల్పించాలనిఅధికారులను ఆదే శించినట్లు వ్యవ సాయశాఖసంచాలకులుడా.బి. గోపి, తెలిపారు. రైతులు పంట వ్యర్థాలను కాల్చకుండా శాస్త్రీయ పద్ధతులను అనుసరించి భూముల సారాన్ని కాపాడుకోవాలనిఆయనవిజ్ఞప్తి చేశారు.

## కేంద్ర ప్రభుత్వ వైపల్యంతో పెట్రోల్, డీజిల్ కొరత



### - ప్రభుత్వ సలహాదారులు వీహెచ్

హైదరాబాద్ (మెట్రో న్యూస్ ): ఎక్కడికి వెళ్లినా పెట్రోల్ నో స్టాక్ అం టున్నారని వైఫల్యానికి కారణం మోదీ కేంద్ర ప్రభుత్వం కారణమని ప్రభుత్వ సలహాదారులు వీ హనుమంత రావు అన్నారు. సోమవారం గాంధీ భవన్లో ఆయన మీడియా తో మాట్లాడారు.మోదీ వల్ల ఆయన స్నేహితులు అంబానీ, అదానీ లాభపడుతున్నారన్నారు పెంచిన పెట్రోల్ ధరలను అం బానీ, అదానీలతో పెట్టించాలని డిమాండ్ చేశారు.యుద్ధాన్ని ఆపేందుకు మోదీ ఎందుకు ప్రయత్నం చేయలేదన్నారు మోదీకి ట్రంప్ ఫ్రెండ్ అని అం టారు కదాట్రంప్‌కి చెప్పి యుద్ధాన్ని ఆపవచ్చు కదా అని ఆయన ప్రశ్నించారు. మోదీ సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటూ అందర్నీ ఇబ్బంది పెడుతున్నారని విమర్శలు చేశారు.యుద్ధం ఎందుకు జరిగిందో మోదీ ఆలోచన చేయాలని కోరారు ఇండియా,పాకిస్తాన్ యుద్ధాన్ని ఆపాను అని ట్రంప్ అన్నారని ఆయన పేర్కొన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి కుంగి పోతోందని రాహుల్ చెబుతున్నారన్నారు ఎన్నికల్లో ఎలా గెలవాలో తెలిసిన అమిత్ షా కి ఆర్థిక సంక్షోభాన్ని ఎలా ఎదుర్కోవాలో తెలియడం లేదా?అని వీ హెచ్ ప్రశ్నించారు..

## ఆటా మహాసభలకు సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం



హైదరాబాద్ (మెట్రో న్యూస్):అమెరికాలోని మేరీల్యాండ్‌లో నిర్వహించనున్న 19వ అమెరికన్ తెలుగు అసోసియేషన్ తెలుగు మహాసభలకు హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం లభించింది. ఈ ఏడాది జూలై 31 నుండి ఆగస్టు 2 వరకు జరగనున్న ఆటా మహాసభలకు రావాలని అమెరికన్ తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం సచివాలయంలో సీఎంను కలిశారు. అమెరికన్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షుడు జయంత్ చల్లా, నేషనల్ కోఆర్డినేటర్ శరత్ వేముల, కాన్ఫరెన్స్ రీజినల్ కోఆర్డినేటర్ తిరుమల రెడ్డి, ఈశ్వర్ బండా, ప్రవీణ్‌పాల్‌రెడ్డితదితరులు ముఖ్యమంత్రి ని కలిసిన వారిలో ఉన్నారు.



2025 బ్యాచ్ ట్రైనీ ఐఏఎస్ అధికారులు సోమవారం నాడు రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను లోక్ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

హైదరాబాద్,
మంగళవారం,
మే 26, 2026



# రెండు వారాల్లో నాలుగోసారి..

ఢిల్లీ (మెట్రోన్యూస్): దేశవ్యాప్తంగా ఇంధన ధరలు మరోసారి భారీగా పెరిగాయి. ప్రభుత్వ రంగ చమురు సంస్థలు సోమవారం పెట్రోల్, డీజిల్ ధరలను సవరించాయి. తాజా పెంపుతో ఢిల్లీలో లీటర్ పెట్రోల్‌పై రూ. 2.61, డీజిల్‌పై రూ. 2.71 పెరిగింది. గత రెండు వారాల్లో ఇంధన ధరలు పెరగడం ఇది నాలుగోసారి. ఈ పెరుగుదలతో దేశ రాజధానిలో లీటర్ పెట్రోల్ ధర రూ. 102.12కు, డీజిల్ ధర రూ. 95.20కు చేరింది.

పశ్చిమాసియాలో అమెరికా-ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లు దాటాయి. కీలకమైన హర్మూజ్ జలసంధి మీదుగా రవాణాకు అంతరాయం కలగడంతో చమురు సరఫరాపై తీవ్ర ప్రభావం పడింది. ఈ నష్టాలను పూడ్చుకునేందుకే చమురు సంస్థలు ధరలను పెంచక తప్పడం లేదని తెలుస్తోంది. ఈ పెంపునకు ముందు, సుమారు 76 రోజుల పాటు ధరలను స్థిరంగా ఉంచడం వల్ల చమురు కంపెనీలు రోజుకు దాదాపు రూ. 1,000 కోట్ల నష్టాన్ని చవిచూశాయని అంచనా.

# ఎన్టీఏ గుణపాఠాలు నేర్చుకోలేదు

## సుప్రీం అసహనం



ఇంటర్నెట్ డెస్క్: దేశవ్యాప్తంగా దుమారం రేపిన నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్ని ఆదేశాలు జారీ చేసినా..గత పేపర్ లీక్ ఘటనల నుంచి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదని అత్యున్నత న్యాయస్థానం అసహనం వ్యక్తంచేసింది. ఈ వ్యవహారంపై ఎన్టీఏతో పాటు కేంద్రం, సీబీఐకి నోటీసులు జారీ చేసింది. ఈ ఏడాది మే 3వ తేదీన దేశవ్యాప్తంగా జరిగిన నీట్ యూజీ 2026 పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం లీకవడం వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. అంతకుముందు 2024లోనూ ఈ పరీక్ష పేపర్ లీక్ చోటుచేసుకుంది. దీంతో ఏటా ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తోన్న ఎన్టీఏపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే వైద్య విద్య ప్రవేశపరీక్ష నిర్వహణ కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి బదులుగా ఓ స్వతంత్ర సంస్థను ఏర్పాటు చేయాలని కోరుతూ ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సోమవారం విచారణ జరిపిన న్యాయస్థానం.. ఎన్టీఏ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసింది. "ఎన్టీఏ తమ వైఫల్యాల నుంచి ఎలాంటి పాఠాలు నేర్చుకోకపోవడం విచారకరమన్నారు.




భూదాన్ భూముల వ్యవహారం

# ఈడీ విచారణకు ఐఏఎస్ అధికారి

హైదరాబాద్ (మెట్రో న్యూస్): భూదాన్ భూముల వ్యవహారంలో ఈడీ(ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్.. ఈరోజు(సోమవారం) ఈడీ విచారణకు హాజరయ్యారు. భూదాన్ భూముల వ్యవహారంలో మనీ లాండరింగ్ కోణంలో ఐఏఎస్ అధికారిని ఈడీ విచారిస్తోంది. అమోయ్ కుమార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఉన్న సమయంలో జరిగిన అక్రమ భూమి బదిలీలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. 2024లో అమోయ్ కుమార్‌ను పలుమార్లు ఈడీ అధికారులు విచారించిన విషయం తెలిసిందే. తాజాగా ఈరోజు(సోమవారం) విచారణకు రావాల్సిందిగా ఐఏఎస్ అధికారికి ఈడీ మరోసారి సమన్లు జారీ చేసింది. మూడు సేల్ డీడ్లు, బ్యాంకు ఖాతాలు, ఆస్తుల వివరాలు అందజేయాలని నోటీసుల్లో పేర్కొంది. దీంతో ఈరోజు సేల్ డీడ్ వివరాలు, సంబంధిత డాక్యుమెంట్లతో అమోయ్ కుమార్.. ఈడీ ఎదుట విచారణకు హాజరయ్యారు. మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో 2023లో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేపట్టింది. నాగారం గ్రామ పరిధిలోని భూదాన్ భూములను అక్రమంగా ప్రైవేట్ వ్యక్తులకు బదిలీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దాదాపు 42 ఎకరాల భూమిని అక్రమంగా కట్టబెట్టి భారీ మొత్తంలో లాభాలు పొందినట్లు అమోయ్ కుమార్‌పై ఆరోపణలు ఉన్నాయి.

## ఆకాశంలో విమానం ఢీకొట్టినా బతికిన పారాగ్లైడర్..

ఆస్ట్రియా ఆల్ప్స్ పర్వతాల్లో భయంకరమైన ప్రమాదం జరిగింది. ఆకాశంలో ప్రయాణిస్తున్న పారాగ్లైడర్‌ను ఓ చిన్న విమానం వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పారాచూట్ ముక్కలైనా సబ్రినా అనే 44 ఏళ్ల అనుభవజ్ఞురాలైన మహిళా పారాగ్లైడర్ సురక్షితంగా బయటపడడం విశేషం.

ఎమర్జెన్సీ పారాచూట్‌తో సేఫ్

విమానం ఢీకొనగానే సబ్రినా నియంత్రణ కోల్పోయారు. వేగంగా భూమివైపునకు దూసుకొచ్చారు. ఆ ప్రమాదకర స్థితిలోనూ కంగారుపడకుండా.. తన దగ్గరున్న ఎమర్జెన్సీ పారాచూట్‌ను తెరిచారు. అది సకాలంలో ఓపెన్ కావడంతో ఆమె వేగం తగ్గి సురక్షితంగా నేలపై ల్యాండ్ కాగలిగారు.

సబ్రినాకు ఒంటిపై కొన్ని గీతలు, చిన్న గాయాలు మినహా ఎలాంటి ప్రమాదం జరగలేదు. సమాచారం అందుకున్న పోలీసులు హెలికాప్టర్‌లో వచ్చి ఆమెను ఆసుపత్రికి తరలించారు.



# టీపీసీసీ చీఫ్‌కు పొగ పెడుతున్నారా!

## మహేష్‌గౌడ్‌కు పదవీ గండం నిజమేనా..? సీఎం మౌనం వెనుక రాజకీయ వ్యూహమా..

హైదరాబాద్ (మెట్రో న్యూస్): ఏం జరిగిందో తెలియదు. ఏం జరుగుతుందో కూడా తెలియదు. కాకపోతే మాడు వాసన వస్తోంది. దీనికి బాధ్యులు ఎవరు అనే ప్రశ్న ఎదురైనప్పుడు.. ఎవరు కూడా తమకేం తెలియదు అన్నట్టుగా మొహాలు పెడుతున్నారు.. కానీ ఇలా పార్టీ ప్రజల్లో పరువు పోగొట్టుకుంటుంటే.. ఆ తదుపరి ఏం జరుగుతుందనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.. ప్రస్తుతం తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్నది ఇదే. త్వరలో మంత్రివర్గం విస్తరణలో అవకాశం లభిస్తుందని జోరుగా ప్రచారం జరుగుతున్న సందర్భంలో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌ను టార్గెట్ చేస్తూ ముఖ్యమంత్రి అనుకూల మీడియాలో వరస కథనాలు రావడం చర్చనీయాంశమవుతోంది. చివరకు పీసీసీ అధ్యక్షుడి జన్మదినం రోజు కూడా రేవంత్, మహేష్‌లు ఇద్దరూ కలుసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న చానల్లో ఉన్నట్టుండి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు వ్యతిరేకంగా కథనాలు ప్రసారమయ్యాయి. ఇది ఒక రకంగా పార్టీ నాయకులను, కేడర్‌ను ఆశ్చర్యాన్ని కలిగించింది. అసలు మహేష్ కుమార్ గౌడ్‌కు పొమ్మనలేక పగబెడుతున్నారా అని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన తర్వాత మహేష్ కుమార్ గౌడ్ క్యాడర్‌కు అందుబాటులో ఉండటం లేదు.. విదేశాలలో ఎక్కువ సమయం ఉంటున్నారు. పార్టీకి సంబంధించిన సామాజిక మాధ్యమాల విభాగాలను బలోపేతం చేయడంలో విఫలమయ్యారు. దీంతో భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా రెచ్చిపోతుంది. కొన్ని సందర్భాలలో ప్రభుత్వాన్ని తీవ్రమైన ఇరకాటంలో పెడుతోందంటూ ఆ చానెల్లో కథనాలు వచ్చాయి. అయితే మహేష్ కుమార్ గౌడ్ ఆ చానల్ తనపై ప్రసారం చేసిన వ్యతిరేక కథనాల పట్ల స్పందించారు. మీడియా మీద గౌరవం ఉంది కాబట్టి తాను ఏమీ అనలేకపోతున్నారని.. కాలమే అన్నిటికి సమాధానం చెబుతుందని ప్రకటించారు. ఆ కథనాలను కాస్త పక్కన పెడితే మహేష్ కుమార్ గౌడ్ టీపీసిసి ప్రెసిడెంట్ అవ్వడానికి ముఖ్య కారణం సీఎం రేవంత్ రెడ్డే... అయితే ఇటీవల 2034 వరకు కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని ప్రకటించారు. ఈ నేపథ్యంలో మహేష్ కుమార్ గౌడ్ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బీసీ ముఖ్యమంత్రి అవతారని అన్నారు. రేవంత్ రెడ్డి ఆ ప్రకటన చేసిన తర్వాత.. మహేష్ కుమార్ గౌడ్ బీసీ ముఖ్యమంత్రి అవుతారని ప్రకటించడం తాజా వివాదానికి కారణం అన్న వాళ్లు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ ఒక వర్గంగా.. రేవంత్ రెడ్డి మరొక వర్గంగా ఉన్నారని ప్రచారం జరుగుతుంది. మొత్తానికి తాజా కథనాలతో కాంగ్రెస్ పార్టీలో ఉన్న అంతర్గత పోరు మరొకసారి బయటపడింది.

సీఎంకు సీపీఐ ధన్యవాదాలు

# కనీస వేతనాలు పెంపు హర్షణీయం



హైదరాబాద్ (మెట్రో న్యూస్): కనీస వేతనాల పెంపు పైన సీపీఐ పార్టీ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. సోమవారం నాడు సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో సీపీఐ బృందం సమావేశమైంది. సీపీఐ ఎమ్మెల్సీ సత్యం, పశ్య పద్మ, ఈ. నరసింహ, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి, బాగం హేమంతరావు, శంకర్, బాల నరసింహ, వీఎస్ బోసు తదితరులు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు. రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులతో సీఎం మాట్లాడుతూ, కేంద్రం సహకరించక పోయినా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం అని తెలిపారు. మొక్క జొన్న దిగుబడి బాగా వచ్చిందని.. అయితే కేంద్రం మొక్కజొన్న కొనుగోలు చేయడం లేదని చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా మొక్క జొన్న కొనుగోలు చేస్తున్నాం అని వివరించారు.



# రైతు గోస, బీజేపీ భరోసా

హైదరాబాద్ (మెట్రో న్యూస్,): తెలంగాణ రైతులు ఎదురుకుంటున్న వ్యవసాయ ఇబ్బందులపై బీజేపీ నేటి నుంచి రైతు గోస, బీజేపీ భరోసా బస్సు యాత్ర నేడు ప్రారంభం అయింది. బీజేపీ తెలంగాణ అధ్యక్షులు ఎన్, రాంచందర్ రావు నాయకత్వం లో బీజేపీ కి చెందిన ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు నాంపల్లి లోని పార్టీ కార్యాలయం నుంచి బస్సులో బయలు దేరారు. తొలి విడత బస్సు యాత్ర వికారాబాద్ జిల్లాలోని కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ సందర్శనతో ప్రారంభం కానుందని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఆ తరువాత గజ్వేల్, భువనగిరి, ఆలేరు, జనగామ, వరంగల్, కాటారం మంథని, పెద్దపల్లి లోని మార్కెట్ యార్డులను సందర్శిస్తుంది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఆయా మార్కెట్ యార్డ్ లలో రైతులతో సమావేశాలు నిర్వహిస్తారు. పంట కొనుగోలులో ప్రభుత్వం లోపాలు, యార్డ్ లలో సౌకర్యాలు వంటి అంశాలపై రైతులతో చర్చిస్తారు.

# 'నత్తనడకగా పంట కొనుగోళ్లు'

సిద్దిపేట (మెట్రో న్యూస్): రెండు రోజుల్లో వడ్ల కొనుగోళ్లు వేగవంతం చేయకపోతే..తానే స్వయంగా వేలాది మంది రైతులతో కలెక్టరేట్‌ను ముట్టడిస్తానని రేవంత్ సర్కారుకు మాజీ మంత్రి హరీశ్ రావు హెచ్చరించారు. వడ్ల కొనుగోళ్లలో ప్రభుత్వానిది మిషన్ మోడ్ కాదు.. కమిషన్ మోడ్ అన్నారు. వడ్లు కొనే పద్ధతి చూస్తే నత్తలు కూడా సిగ్గుపడతాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారడీ మాటలు, ఢిల్లీ ట్రిప్పులు ఆపి.. కొనుగోలు కేంద్రాలకు లారీల ట్రిప్పులు పెంచాలని డిమాండ్ చేశారు. క్వింటాల్‌కు 5 కిలోల తరుగుతో రైతులు నిలువునా మోసపోతున్నా మంత్రులకు, అధికారులకు పట్టింపు లేదు. సిద్దిపేట గడ్డపై 45 రోజుల్లో పూర్తి రైతుబంధు ఇస్తానని ప్రగల్భాలు పలికిన సీఎం.. 63 రోజులైనా ఆ మాట నిలబెట్టుకోలేదని ఆగ్రహించారు. సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సందర్శించారు. నినికల్లాల్లో రోజుల తరబడి పడిగాపులు కాస్తున్న రైతుల కష్టాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, వడ్ల కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

# నాగర్ కర్నూల్‌లో మంత్రి జూపల్లి రైస్ మిల్లుల తనిఖీలు



నాగర్ కర్నూల్ (మెట్రో న్యూస్): జిల్లా కేంద్రంలోని సత్యసాయి రైస్ మిల్లు, చందుబట్ల మండలంలోని శ్రీ వెంకటేశ్వర అగ్రో ఇండస్ట్రీస్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం ఆకస్మిక తనిఖీలు చేశారు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు రైస్ మిల్లుల్లో ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియపై మంత్రి ఆరా తీశారు నిరోజుల తరబడి ధాన్యం అన్‌లోడ్ చేయకుండా లారీలను నిలిపివేయడంపై మిల్లు యాజమాన్యాలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు నితాలు, తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి జూపల్లి హెచ్చరించారు. నికొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం పేరుకుపోవడానికి గల కారణాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. నిరోజుల తరబడి లారీల్లోనే ధాన్యం ఉండటంపై మిల్లు యజమానుల తీరుపై మంత్రి మండిపడ్డారు రైతులకు నష్టం కలిగించే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. రైస్ మిల్లులు, గోదాముల వద్ద ప్రతి లారీ అన్‌లోడ్ అయ్యేలా పర్యవేక్షించాలని ఎస్పీకి మంత్రి ఆదేశాలు ఇచ్చారు. మిల్లులు, గోదాముల వద్ద పోలీస్ నిఘా ఏర్పాటు చేయాలని కూడా ఆదేశించారు.

కృషితోనాస్తి దుర్భిక్షం

మెట్రో ఈవినింగ్స్

4, హైదరాబాద్ మంగళవారం మే 26, 2026

# గ్రామ పంచాయతీలకు నిధుల పండగ

తెలంగాణకు కేంద్రం తీపి కబురు అందించింది. 16వ ఆర్థిక సంఘం ఐదేళ్ల కాలానికి (2026-31) రా(ష్ట్రానికి రూ.9,968 కోట్ల గ్రాంట్లను కేటాయించింది. గ్రామీణ జనాభా, వైశాల్యం ప్రాతిపదికన ఈ నిధుల కేటాయింపు జరిగింది. గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లలో మౌలిక వసతులు, తాగునీరు, పారిశుద్ధం తదితర ప్రజాసేవలకే వీటిని ఉపయోగించాలని వేతనాలు, పెన్షన్లకు వాడరాదని కేంద్రం స్పష్టం చేసింది. నిధుల బదిలీ, వినియోగంలో పారదర్శకత కోసం ఆడిట్ నివేదికలు, ఇ-గ్రామ్‌స్వరాజ్ పోర్టల్ నమోదును తప్పనిసరి చేస్తూ కఠిన మార్గదర్శకాలను జారీ చేసింది. తెలంగాణలోని గ్రామీణ స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్ర 16వ ఆర్థిక సంఘం భారీగా నిధులను కేటాయించింది. 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి 2030-31 వరకు ఐదేళ్ల కాలానికి గాను రా(ష్ట్రానికి రూ.9,968 కోట్లను నిర్దేశించింది. ఈ నిధుల వినియోగం, పర్యవేక్షణ, పారదర్శకతపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ నిధులను కేవలం గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా ప్రజా పరిషత్‌లలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుద్ధం, వ్యర్థాల నిర్వహణ, గ్రామీణ రహదారులు, (స్ట్రీట్ లైట్‌ల ఏర్పాటు వంటి ప్రజా సేవల కోసమే వినియోగించాలని కేంద్రం స్పష్టం చేసింది. అయితే ఈ గ్రాంట్లను ఎలాంటి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, పెన్షన్ల చెల్లింపుల కోసం ఉపయోగించరాదని ఖచ్చితమైన నిబంధన విధించింది. నిధుల దుర్వినియోగానికి తావులేకుండా ఉండేందుకు కేంద్రం కఠినమైన పర్యవేక్షణ నిబంధనలను తెచ్చింది. ప్రతి స్థానిక సంస్థ ఎప్పటికప్పుడు తమ వ్యయ వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని పేర్కొంది. త్రైమాసిక, వార్షిక పురోగతి నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాలని, వాటి ఆధారంగా సమగ్ర నివేదికలను రాష్ట్రం కేంద్రానికి సమర్పించాలని ఆదేశించింది. ఆడిట్‌లో ఏవైనా లోపాలు గుర్తిస్తే తక్షణమే సరిదిద్దాలని, అవకతవకలు, నిధుల దుర్వినియోగం జరిగినట్లు తేలితే చట్టపరమైన కఠిన చర్యలు

## //ఎడిటోరియల్//

తీసుకోవాలని దీనిపై తగిన పరిపాలన ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఐదేళ్ల కాలానికి ఆర్థిక సంఘం దేశం మొత్తానికి రూ.4,35,236 కోట్లను గ్రాంట్లుగా ప్రకటించింది. ఇందులో 80 శాతం నిధులు నేరుగా పంచాయతీలకు, 10 శాతం మండల పరిషత్‌లకు, మరో 10 శాతం జిల్లా పరిషత్‌లకు దక్కుతాయి. ఈ నిధులను ఏటా జూన్, అక్టోబర్ నెలల్లో రెండు విడతల్లో విడుదల చేస్తారు. అయితే మొత్తం నిధుల్లో 20 శాతం నిధుల విడుదలను పనితీరు ఆధారంగా కేంద్రం నిర్ణయిస్తుంది. రా(ష్ట్రాలు స్థానిక సంస్థలకు ఏ మేరకు ఆర్థిక వనరులు సమకూరుస్తున్నాయనే అంశంపై రాష్ట్ర పనితీరును, పన్నుల వసూళ్లు, సొంత ఆదాయ వనరుల పెంపుదల ఆధారంగా పంచాయతీల పనితీరును పరిగణనలోకి తీసుకుంటారు. 2026 నాటి అంచనాల ప్రకారం గ్రామీణ జనాభాకు 90 శాతం, రాష్ట్ర వైశాల్యానికి 10 శాతం వెయిటేజీ ఇచ్చారు. ఈ లెక్కన తెలంగాణ గ్రామీణ జనాభాకు 1.92 శాతం, వైశాల్యానికి 0.37 శాతం చొప్పున మొత్తం రూ.9,968 కోట్ల నిధులు దక్కాయి. మొదటి విడత నిధుల విడుదల కోసం రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి కేటాయించిన బడ్జెట్ వివరాలతో పాటు, 2025-26 ఆర్థిక సంవత్సరం నాటి స్థానిక సంస్థల ఆడిట్ నివేదికలను సమర్పించాల్సి ఉంటుంది. మొదటి విడత నిధుల వినియోగ ధ్రువీకరణ, పురోగతి ఆధారంగానే రెండో విడత నిధులు విడుదలవుతాయి. కేంద్రం నుంచి గ్రాంట్లు నేరుగా రాష్ట్ర ప్రభుత్వ ఖాతాకు చేరుతాయి. అక్కడి నుంచి కేవలం పది పనిదినాల్లోగా సంబంధిత గ్రామీణ స్థానిక సంస్థల ఖాతాలకు రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేయాలి. రాజ్యాంగంలోని 9వ భాగం ప్రకారం సక్రమంగా ఎన్నికలు జరిగి, ప్రజాప్రతినిధులు ఉన్న స్థానిక సంస్థలకే ఈ నిధులు విడుదలవుతాయి. నిర్దేశిత అవసరాలకు కేటాయించిన నిధులను వాటికే వెచ్చించాలి.

## కుంటి సాకులు

మెట్రో డైలీ

టైమ్ బాగోలేదని ఎన్నడూ అనకు..
టైమ్ ఇచ్చిన అవకాశాన్ని..
నీ చేతకాని సోమరితనంతో..
వదులుకున్నావని తెలుసుకో నేస్తం..!
నా అదృష్టం బాగోలేదని..
ఓటమికి కొత్త పేరు పెట్టకు
అదృష్ట దురదృష్ట పదాలు..
నీకు నువ్వు పెట్టుకున్న కుంటి సాకులే !
నా తలరాత బాగోలేదని అనకు..
పెన్ను నీదే పేపరూ నీదే
నీ నుదుటి రాతను నీవే..
రాసుకోవాలని అంగీకరించు మిత్రమా !
వర్జం, దుర్ముహూర్తం అని..
కుంటి సాకులు చెప్పకు ఎన్నడూ..
సత్కార్యానికి సదా ఉంటాయి..
శుభముహూర్తాలే కదా నరుడా !
పిల్లి, విధవ ఎదురొచ్చిందని..
ఖాళీ బిందెలు ఆహ్వానించాయని..
నీ వైఫల్యానికి ముద్దు పేరు పెట్టకు..
నీ భవిష్యత్తును పిల్లి చేతులో పెట్టకు !
బల్లి మీద పడిందని..
బల్లి పడే శాస్త్రన్ని చదవకు..
బల్లికి నీ బతుకును నిర్ణయించే..
మూర్ఖపు ఆలోచనలు చేయకు నేస్తం !
సత్కార్యానికి వెళ్లే ముందు..
నీకు ఇష్టమైన వారు ఎదురు రాలేదని..
నీ అపజయానికి మరో పేరు పెట్టకు
నీ ఎదుగుదలకు కావల్సింది నీ విజ్ఞానమే !
నేను నష్ట జాతకుడినని..
ఆడక ముందే ఓటమి అంగీకరించకు..
సదాలోచనలే మంచి జాతకాలు
సత్కర్మలే సంతోష జీవన పయనాలు !
నీ జాతకం నీవే రాసుకో..
నీ భవిష్యత్తుకు నీవే దారి వేసుకో..
నీ గెలుపుకు నీవే కర్త కర్మ క్రియ అని..
నీ జీవిత వృనికి నీవే నీరు పోసుకో !

మధుపాళీ 9949700037

# ప్రజారోగ్య సమస్యగా థైరాయిడ్ రుగ్మతలు




థైరాయిడ్ గ్రంథికి సంబంధించిన రుగ్మతలు ప్రపంచవ్యాప్తంగా ఒక బిలియన్ ప్రజలకు ఓ ప్రధాన సమస్యగా నిలుస్తున్నాయి. స్వర పేటికకు కింది భాగాన ఇరువైపుల చిన్న సీతాకోకచిలుక ఆకారంలో ఉన్న థైరాయిడ్ గ్రంథి ప్రధాన విధుల్లో శక్తి సంబంధ జీవ వ్యవస్థలను సక్రమంగా నిర్వహించడం, శరీర ఉష్ణోగ్రత నియంత్రణ, మానసిక ఆరోగ్యం, గుండె సక్రమంగా కొట్టుకోవడం, శరీర పెరుగుదలకు దోహదపడడం లాంటి ప్రధాన విధులు వస్తాయి. థైరాయిడ్ స్రవించే హార్మోన్ల మూలంగా శక్తి వినియోగ ప్రక్రియలు సక్రమంగా జరుగుతాయి. థైరాయిడ్ రుగ్మతల పట్ల సంపూర్ణ అవగాహన, ముందస్తు పరీక్షల నిర్వహణ, చికిత్స మార్గాల పరిజ్ఞానం, తీసుకోవలసిన జాగ్రత్తలను చర్చించడానికి ప్రతి ఏట 25 మే రోజున "ప్రపంచ థైరాయిడ్ దినం" లేదా "వరల్డ్ థైరాయిడ్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. థైరాయిడ్ రుగ్మతల పట్ల సదస్సులు, ఉచిత థైరాయిడ్ క్యాంపులు, విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు, థైరాయిడ్‌కు సంబంధించిన జాగ్రత్తలను వివరించడంతో వంటి పలు కార్యక్రమాలను ఈ వేదికగా చర్చిస్తారు. ప్రపంచ థైరాయిడ్ దినోత్సవం-2026 ఇతివృత్తంగా "థైరాయిడ్ మరియ పోషకాహారం - అవగాహన అవసరం" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. నినిథైరాయిడ్ రుగ్మతలకు కారణాలు, రోగ లక్షణాలు: శరీరంలో థైరాయిడ్ హార్మోన్లు సాధారణం కన్న తక్కువగా లేదా ఎక్కువగా స్రవించడం వల్ల థైరాయిడ్ రుగ్మతలు జనిస్తాయి. శరీరంలో అయోడిన్ లోపంతో గాయిటర్, థైరాయిడిటిస్, థైరాయిడ్ వాపు, క్యాన్సర్ కారక ట్యూమర్లు, జెనెటిక్ కారణాలు, ఆటోఇమ్యూన్ వ్యాధులు కలుగుతాయి. థైరాయిడ్ అతి చురుకుదనం వల్ల హైపర్ థైరాయిడిజమ్ రుగ్మత కలిగి చికాకు, అలసట, రుతుస్రావం తగ్గడం, మలబద్ధకం, చర్మం పొడిబారడం, కండరాల బలహీనత, చెమట పట్టడం, ఆకలి పెరగడం లాంటి లక్షణాలు కలిపిస్తాయి. థైరాయిడ్ చురుకుదనం తగ్గినపుడు హైపోథైరాయిడిజమ్ రుగ్మత కలిగి బరువు మారడం, ఒత్తిడి, అధిక రుతుస్రావం, మెడ వాపు, అలసిపోవడం, బలహీనత, కండరాల నొప్పి, వెంట్రుకలు ఊడిపోవడం, పొడి చర్మం దురద, ఏకాగ్రత లోపం లాంటి లక్షణాలు కలుగుతాయి.

## మెట్రో తెలంగాణ చావడి




నినిభారత్‌లో థైరాయిడ్ సమస్యలు - తీసుకోవలసిన జాగ్రత్తలు: థైరాయిడ్ రుగ్మతల భారం భారత్‌పై అధికంగా ఉ ఒడడం విచారకరం. మన దేశంలో దాదాపు 33 శాతం ప్రజలుగా రుగ్మతల వలయంలో చిక్కడం జరుగుతోంది. ప్రతి ఎనిమిది మందిలో ఒక్కరికి హైపోథైరాయిడిజమ్ రుగ్మత నమోదు అవుతున్నది. అయోడిన్‌లోపం కారణంగా 200 మిలియన్ల భారతీయులు గాయిటర్ రోగం బారిన పడుతున్నారు. అయోడిన్ లోపం వల్ల పిల్లల్లో బుద్ధి మాంద్యం కూడా కలుగుతోంది. గర్భవతుల్లో థైరాయిడ్ సమస్యలు ఉత్పన్నం అయినపుడు తల్లికి, బిడ్డకు కూడా ప్రమాదం కావచ్చు.

ఈ ప్రత్యేక సందర్భాల్లో నెలలు నిండకముందే ప్రసవాలు లేదా అబార్షన్ పద్ధతులను ఆశ్రయించాల్సి వస్తుంది. పోషకాహారం తీసుకోవడం, తరుచుగా థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవడం, తగు వైద్య సలహాలు తీసుకోవడం, బరువు పెరగకుండా లేదా తగ్గకుండా చూసుకోవడం, విధిగా వ్యాయామం చేయడం, పాల ఉత్పత్తులు/ చేపలు/గుడ్లు/బ్రెకోలి/నట్స్, బట్టర్/ఉల్లి/వెల్లుల్లి/ బెర్రీస్/ఆంటీ-ఆక్సిడెంట్లు ఉన్న ఆహారం లాంటివి అధికంగా తీసుకోవడం, అయోడిన్ లోపం రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు కనిపిస్తాయి. థైరాయిడ్ సమస్యలు పురుషుల్లో కన్న మహిళల్లో ఐదు రెట్లు అధికంగా కనిపిస్తాయి. థైరాయిడ్ రుగ్మతను నిర్ధారించడంలో ఆలస్యం అయితే సంతానలేమి, గుండె జబ్బులు, మానసిక రుగ్మతలు లాంటి ప్రమాదక అనారోగ్యాలు కలుగుతాయి. థైరాయిడ్ రుగ్మతలకు దూరంగా ఉండడానికి కావలసిన జీవనశైలి మార్పులు చేసుకొని ఆయురారోగ్యాలతో జీవితాలను సుసంపన్నం చేసుకుందాం.



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## మెట్రో ఇలవేల్పు

# వ్యాధులు నశింపజేసే కర్కటేశ్వర ఆలయం విశిష్టత






తమిళనాడులోని కుంభకోణం ఆలయాల నగరంగా విరాజిల్లుతోంది. ఒకటి కాదు, రెండు కాదు, ఏకంగా 2000 ఆలయాలు ఒక్క కుంభకోణంలోనే వెలసి ఉన్నాయంటే ఈ నగరం ఎంత విశిష్టమైనదో తెలుస్తోంది. సాధారణంగా శివాలయం లేని ఊరు ఉండదంటారు. కానీ కుంభకోణంలో ప్రతి వీధిలో ఒక శివాలయం దర్శనమివ్వడం విశేషం. అలాంటి కుంభకోణంలో వెలసిన అతి ప్రాచీనమైన ఒక శివాలయం గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

వ్యాధులు నశింపజేసే కర్కటేశ్వరుడు

ఆలయాల క్షేత్రంగా విరాజిల్లుతున్న కుంభకోణంకు సమీపంలో పవిత్ర కావేరి నదీతీరంలో పచ్చటి పంట పొలాల మధ్యలో తిరుందుదేవన్గుడి ఆలయంలో పరమేశ్వరుడు కర్కటేశ్వరుడిగా వెలసి భక్తుల పాలిట ఆరోగ్య ప్రదాతగా విరాజిల్లుతున్నాడు. నండు కోవిల్ గా ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రంలో శివునికి అభిషేకం చేసిన నువ్వుల నూనెను ప్రసాదంగా ఇస్తారు. ఈ నూనెను సేవిస్తే దీర్ఘకాలిక రోగాలు సైతం నయమవుతాయని విశ్వాసం.

స్థల పురాణం

పూర్వం దుర్వాస మహర్షి శివ పూజ చేస్తుండగా చూసిన ఓ గంధర్వుడు మహర్షిని చూసి ‹మీ నడక పీత నడకలా ఉందని› వేళాకోళం చేశాడు. దానితో అసలే కోపిష్టి అయిన దుర్వాస మహర్షి ‹పీతగానే పడి ఉండమని› శపించాడు. దాంతో గంధర్వుడు పశ్చాత్తాపం చెంది మహర్షిని శరణువేడి శాపోపశమనం చెప్పమని ప్రార్థించాడు. అప్పుడు దుర్వాస మహర్షి గంధర్వునితో ‹దీక్షగా శివుని ఆరాధిస్తే పీత రూపం తొలగుతుందని› శాపోపశమనం గురించి చెప్పాడు. ఆనాటి నుంచి గంధర్వుడు పీత రూపంలో శివుణ్ణి ఆరాధించసాగాడు.

ఇంద్రుని శివ పూజ


ఒకసారి దేవేంద్రుడు 1008 కమలాలతో శివుని పూజించాలని సంకల్పిస్తాడు. ఆ విధంగా ఇంద్రుడు ప్రతిరోజూ 1008 కమలాలతో శివుని పూజించసాగాడు. ఒకరోజు ఇంద్రుడు తెచ్చిన 1008 కమలాల్లో ఒకటి తగ్గుతుంది. ఇలా ఎందుకు జరిగిందని ఇంద్రుడు ఆశ్చర్యపోయి పరిసరాలు గమనించగా పీత ఒక కమలాన్ని శివునికి సమర్పించడాన్ని చూశాడు. అంతే ఇంద్రుడు తన ఆయుధంతో ఆగ్రహంతో పీతపై దాడి చేయబోగా, అది వెళ్లి శివలింగంపై ఉన్న రంధ్రంలో దాక్కుంది. దాంతో ఇంద్రుని ఆయుధం శివలింగానికి బలంగా తగిలి గాటు పడుతుంది.

శివుని క్షమాపణ కోరిన ఇంద్రుడు

తన ఆయుధంతో శివలింగానికి దెబ్బ తగలడంతో ఇంద్రుడు విచారించి శివుని క్షమించమని ప్రార్థిస్తాడు. అంతట భక్తవత్సలుడైన శివుడు ప్రత్యక్షమై దేవేంద్రుడిని అనుగ్రహించడంతో పాటు శివలింగంలో దాగిఉన్న పీతకు కూడా పూర్వపు గంధర్వ రూపాన్ని అనుగ్రహిస్తాడు. పీత అంటే కర్కటానికి శాపవిమోచనం కలిగించాడు కాబట్టి ఇక్కడ శివుడు కర్కటేశ్వరుడుగా పూజలందుకుంటున్నాడు. ఆనాడు శివలింగంపై ఏర్పడిన గాటు, పీత దాక్కున్న శివలింగంపై రంధ్రాన్ని ఈనాటికీ దర్శించవచ్చు.

చోళరాజును కరుణించిన కర్కటేశ్వరుడు

ఒకానొక సమయంలో ఈ ప్రాంతాన్ని పరిపాలించిన చోళరాజు అంతుచిక్కని వ్యాధితో బాధపడుతుండేవాడు. రాజ వైద్యులు ఎంత ప్రయత్నించినా రాజు వ్యాధి నయం కాలేదు. అప్పుడు చోళరాజు పరమేశ్వరునికి మొరపెట్టుకోగా శివపార్వతులు మానవ రూపంలో వచ్చి



రాజుకు మహిమగల విభూతిని అనుగ్రహిస్తారు. ఆ విభూతి ధరించిన వెంటనే రాజు పరిపూర్ణ ఆరోగ్యవంతుడవుతాడు. రాజు ఆరోగ్యవంతుడు అయిన తక్షణమే శివపార్వతులు అదృశ్యమవుతారు. తరువాత రాజు వారి కోసం ఎంత వెతికించినా దొరకలేదు. వారి జాడ కోసం ఆవేదనతో చింతిస్తున్న చోళరాజుకు ‹నీ భక్తికి మెచ్చి నీ జబ్బును నయం చేసాం. పీత నన్ను పూజించిన చోట శివాలయాన్ని నిర్మించు! నన్ను నమ్మి కొలిచిన భక్తుల రోగాలను హరించి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాను› అనే శివ వాణి వినిపించింది.

తిరుందుదేవన్గుడి ఆలయం ఇలా ఏర్పడింది?

ఈ విధంగా వినిపించిన శివవాణిని విన్న చోళరాజు సంతోషంతో శివుడు చెప్పినట్లే పీత శివుని పూజించిన చోట గొప్ప శివాలయాన్ని నిర్మించాడు. ఆ క్షేత్రమే తిరుందుదేవన్గుడి ఆలయం.

## నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ప్రమాణస్వీకార మహోత్సవం




మెట్రో న్యూస్ రాజన్న సిరిసిల్ల వేములవాడ, మే 25 : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం వేములవాడ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. పట్టణంలోని మున్నూరు కాపు కళ్యాణమండపంలో జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గం, సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు కొలిపాక నర్సయ్య ,ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ లతో పాటు కార్యవర్గశీ ,సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ టీయూడబ్ల్యూజే హెచ్ 143 సంఘ బలోపేతం, సభ్యుల సంక్షేమం కోసం ఆహర్నిశలు కృషి చేస్తామన్నారు. త్వరలోనే అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరి కోసం ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులతో పాటు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సీ వసతి గృహాల్లో దఖాస్తుల స్వీకరణ




చిగురుమామిడి: (మెట్రోన్యూస్)చిగురుమామిడి మండలంలోని చిగురుమామిడి, ఇందుర్తి, రేకొండ గ్రామాల్లోని వెనుకబడిన బాలుర సంక్షేమ వసతి గృహాలు (ఎస్సీ హాస్టల్) లో విద్యార్థులు ఉండేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయా హాస్టల్ వార్డెన్లు మహేందర్ రెడ్డి, కిషన్ నాయక్, లకేందర్ తెలిపారు. చిగురుమామిడి హాస్టల్లో 82, ఇందుర్తి హాస్టల్లో 79, రేకొండ హాస్టల్లో 78 ఖాళీలు ఉన్నట్లు వారు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంతో పాటు తెలుగు మీడియం బోధన ఉందని, ప్రభుత్వం అన్ని విధాల విద్యార్థులకు సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. గత విద్యా సంవత్సరంలో ఈ హాస్టళ్లలోని విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు.

# పరస్పర విమర్శలతో రైతుల సమస్యలు పక్కదారి పట్టిస్తున్నారు.

### -మక్కా,వడ్ల కొనుగోళ్లు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్

### -ఈ నెల 27న పెద్దపల్లిలో 'రైతు గోస ఉ బీజేపీ భరోసా' బస్సు యాత్ర

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి తీవ్ర విమర్శలు



మెట్రో న్యూస్ పెద్దపల్లి.రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను,పరస్పర విమర్శలతో అధికార,ప్రతిపక్ష పార్టీ ప్రజాప్రతినిధులు పక్కదోవ పట్టిస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు.ఎమ్మెల్యే విజయరమణరావు,మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా పరస్పరం విమర్శలు చేసుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆధ్వర్యంలో "రైతు గోస ఉ బీజేపీ భరోసా" బస్సు యాత్ర ఈ నెల 27న పెద్దపల్లి జిల్లాలో కొనసాగనుందని తెలిపారు.ఈ యాత్ర కాటారం, మంథని,పెద్దపల్లి ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా సోమవారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన బీజేపీ నాయకులు,అక్కడ వడ్లు మరియు మక్కా కొనుగోళ్లలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించారు. రైతులకు బీజేపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం,అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస సదుపాయాలు కూడా కల్పించలేదని,గన్నీ సంచులు, తాడులు,హమాలీలు అందుబాటులో లేరని అన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించిన తర్వాత నాణ్యత పేరుతో తిరస్కరిస్తున్నారని, దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపించిన బీజేపీ నేతలు, ప్రస్తుత ఎమ్మెల్యే విజయరమణరావు పాలనలో కూడా కమిషన్లు,మైనింగ్ మాఫియా,బ్లాక్‌మెయిల్ రాజకీయాలు పెరిగాయని విమర్శించారు.ఇద్దరు నేతలు ప్రజా సమస్యలను పరిష్కరించకుండా పరస్పరం సవాళ్లు విసురుకుంటున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే మధ్య సిండికేట్ రాజకీయాలు నడుస్తున్నాయని,మిల్లర్లతో కుమ్మక్కై రైతుల కష్టార్జితాన్ని దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో రానున్న రోజుల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని,అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్,జిల్లా ఉపాధ్యక్షుడు సొదరి మహేందర్,జిల్లా కార్యదర్శి శివంగారి సతీష్, పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కళాభారతిలో మహిళా వారోత్సవాలు




కరీంనగర్, బ్యూరో మెట్రో న్యూస్ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ సోమవారం కళా భారతి లో -మహిళా వారోత్సవాలు న్యూట్రిషన్ మిషన్ టీం తో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్వాడీ,మెప్మా, మున్సిపల్ డిపార్ట్మెంటు చేస్తున్న ఆక్టివిటీస్ చాలా బాగా ఉన్నాయి అని ప్రజలకు ఎంత గానో లబ్ధి చేకూరుతుందో వివరించారు. ప్రజలందర ప్రభుత్వ సేవలను పొందాలి అన్నారు. మహిళలు తమ ఆరోగ్య పట్ల శ్రద్ధ చూపాలి మహిళలు ఆరోగ్యాంగా ఉంటే నే కుటుంబం ఆరోగ్యాంగా ఉంటుంది అని తద్వారా ఆరోగ్య సమాజం నిర్మించ బడుతుందని అన్నారు. కళా భారతి లో హెల్త్ డిపార్ట్మెంట్ వాళ్ళు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు లో మహిళలు హెల్త్ చెకప్ చ్యువకోవాలి అని అన్నారు. ఏ స్కీం అయిన అది క్షేత్ర స్థాయి వరకు ప్రజల దాక చేరాలని తెలిపారు. కార్యక్రమం చివర్లో స్త్రీ లకు చీరల డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. అంగన్వాడీ టీచర్స్ కి వంటల పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది. జంక్ ఫుడ్ తినకూడదని, ఆయిల్ షుగర్ వాడకం తగ్గించాలని పోషకహారం ప్రాధాన్యత ను వివరించి ప్రతిజ్ఞ చేయించారు.కళా భారతి లో ఏర్పాటుచేసిన స్టాల్స్ ని మున్సిపల్ కమిషనర్ మేయర్ ప్రజా ప్రతినిధులు చూడడం జరిగింది టోల్ ఫ్రీ నెంబర్181,1098 ప్రదర్శించారు .ఈ కార్యక్రమం లో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్, పలుగురు కార్పొరేటర్స్, ఐబొ సరస్వతి, సిడిపిఓ సబిత, డిప్యూటీ కమిషనర్ వేణుమాధవ్ డి ఎం సి శ్రావణి టీఎంసీ మానస అంగన్వాడీ టీచర్స్, స్త్రీలు, మహిళలు పాల్గొన్నారు.

## భూముల రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువల సవరణ సమావేశం



జగిత్యాల జిల్లా ప్రతినిధి , మే 25 (మెట్రో న్యూస్) : జగిత్యాల జిల్లా వ్యాప్తంగా మార్కెట్ విలువల (=వజఅంవఎ మీుతీనివ్ ఖుశ్రీబవం) సవరణలపై నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశం విజయవంతంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆధ్వర్యశీలో ఈ సమావేశానికి సంబంధిత అన్ని శాఖల అధికారులు హాజరై మార్కెట్ విలువల పునర్విమర్శపై విస్తృతంగా చర్చించారు.

సమావేశంలో ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్. నెం.41, రెవెన్యూ (రిజిస్ట్రేషన్-×) శాఖ, తేదీ 25-04-2025 ప్రకారం భూ మార్కెట్ విలువల సవరణకు సంబంధించిన మార్గదర్శకాలు, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల వర్గీకరణ, వ్యవసాయ, వ్యవసాయేతర భూముల విలువల నిర్ణయం, ప్రధాన రహదారులకు ఆనుకుని ఉన్న ఆస్తుల ప్రత్యేక విలువల నిర్ణయం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించబడింది. అదనంగా, పట్టణ ప్రాంతాలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీ ప్రాంతాలలో మార్కెట్ విలువల నిర్ణయానికి సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన కమిటీల బాధ్యతలు, విధానాలు, స్థానిక స్థాయిలో అనుసరించాల్సిన చర్యలపై అధికారులకు అవగాహన కల్పించబడింది. జిల్లాలోని అన్ని సబ్-రిజిస్ట్రార్ పరిధుల్లో భూముల ప్రస్తుత మార్కెట్ పరిస్థితులను పరిశీలించి పారదర్శకంగా, ప్రజలకు అనుకూలంగా మార్కెట్ విలువల సవరణ ప్రక్రియ చేపట్టాలని అధికారులకు సూచించబడింది. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్. లత , ఆర్డీవోలు మధుసూదన్, నరసింహ రావు, జీవాకర్ రెడ్డి, జిల్లాలోని అందరు తహసీల్దార్లు, ఎంపిడివోలు, మునిసిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ఎస్సి డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ గా బత్తుల పరశురాములు.

సైదాపూర్. టీపీసీసీ ఎస్సి డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ గా బత్తుల పరశురాములు నియమితులయ్యారు. ఈ మేరకు టీపీసీసీ ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. అట్టి నియామకం వెంటనే అమలులోకి వస్తుందని ఉత్తర్వులో పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం గొల్ల గూడెం గ్రామానికి చెందిన పరశురాములు గత కొన్నాళ్ళు గా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడమే కాకుండా ఎస్సి సామాజిక వర్గ అభివృద్ధి కి పాటుపడుతున్నారు. ఆయన సేవలను గుర్తించిన ఎమ్మెల్యే సత్యనారాయణ తనను వైస్ చైర్మన్ గా నియమించారు. పరశురాములు ఎస్సిల అభివృద్ధి కి పార్టీపరంగా నిర్వహించే కార్యక్రమాలతో పాటు ఎస్సి డిపార్ట్మెంట్ చేపట్టబోయే అభివృద్ధి పనులను అట్టడుగు స్థాయి కి చేరవేయనున్నారు. ఈ సందర్భంగా పరశురాములు మాట్లాడుతూ తన పై నమ్మకం తో ఎస్సి డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ గా నియమించిన ఎమ్మెల్యే సత్యనారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు. తన సూచనలను తూచ తప్పకుండా పాటిస్తూ ఎస్సి ల అభివృద్ధి కి పాటుపడుతానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## మాత శిశువుల ఆరోగ్య పరిరక్షణలో తల్లి పాత్ర పోషిస్తున్న అంగన్వాడి కేంద్రాలు

### ప్రతి శిశువును పదిలంగా కాపాడుకుంటాం: సీడీపీఓ స్వరూప



భీమదేవరపల్లి మే 25, (మెట్రో న్యూస్):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంప్రతి శిశువు ఆరోగ్యంగా, సురక్షితంగా ఎదగడానికి అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని భీమదేవరపల్లి సీడీపీఓ స్వరూప పేర్కొన్నారు. సోమవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని రెండవ అంగన్‌వాడీ కేంద్రంలో "ప్రజా పాలన ఉ 90 రోజుల కార్యక్రమం"లో భాగంగా పోషకాహార మహోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గర్భధారణ దశ నుంచే శిశువుకు ప్రాథమిక విద్య అందే వరకు అంగన్‌వాడీ కేంద్రాలు తల్లి పాత్రను పోషిస్తాయని తెలిపారు. .కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, ముల్కనూర్ పీహెచ్‌సీ వైద్యురాలు జ్యోత్స్న, సూపర్వైజర్ అనిత, ఏ ఎన్ ఎం కళ, వార్డు సభ్యుడు అనిల్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో ఆఫీస్ ఎదుట కాంగ్రెస్ నిరసన




జగిత్యాల అర్బన్, మే 25 (మెట్రో న్యూస్) : ఆర్డీవో ఆఫీస్ ఎదుట కాంగ్రెస్ నిరసన వ్యక్తం చేశారు. సోమవారం కేంద్ర ప్రభుత్వం మక్కలు, వరి ధాన్యానికి మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయక రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ, పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి, సామాన్య ప్రజలపై భారం మోపుతున్న సందర్భంగా జగిత్యాల ఆర్డీవో ఆఫీసు ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఓల్డ్ హై స్కూల్ నుండి పాదయాత్ర గా వచ్చిన కాంగ్రెస్ నాయకులు జగిత్యాల అర్ డి ఓ కార్యాలయం ఎదుట నిరసన అనంతరం ఆర్డీవో కు వినతి పత్రాన్ని సమర్పించనున్నారు.


# కళాభారతిలో మహిళా వారోత్సవాలు



కరీంనగర్, బ్యూరో మెట్రో న్యూస్ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ సోమవారం కళా భారతి లో -మహిళా వారోత్సవాలు న్యూట్రిషన్ మిషన్ టీం తో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్వాడీ,మెప్మా, మున్సిపల్ డిపార్ట్మెంటు చేస్తున్న ఆక్టివిటీస్ చాలా బాగా ఉన్నాయి అని ప్రజలకు ఎంత గానో లబ్ధి చేకూరుతుందో వివరించారు. ప్రజలందర ప్రభుత్వ సేవలను పొందాలి అన్నారు. మహిళలు తమ ఆరోగ్య పట్ల శ్రద్ధ చూపాలి మహిళలు ఆరోగ్యాంగా ఉంటే నే కుటుంబం ఆరోగ్యాంగా ఉంటుంది అని తద్వారా ఆరోగ్య సమాజం నిర్మించ బడుతుందని అన్నారు. కళా భారతి లో హెల్త్ డిపార్ట్మెంట్ వాళ్ళు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు లో మహిళలు హెల్త్ చెకప్ చ్యువకోవాలి అని అన్నారు. ఏ స్కీం అయిన అది క్షేత్ర స్థాయి వరకు ప్రజల దాక చేరాలని తెలిపారు. కార్యక్రమం చివర్లో స్త్రీ లకు చీరల డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. అంగన్వాడీ టీచర్స్ కి వంటల పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది. జంక్ ఫుడ్ తినకూడదని, ఆయిల్ షుగర్ వాడకం తగ్గించాలని పోషకహారం ప్రాధాన్యత ను వివరించి ప్రతిజ్ఞ చేయించారు.కళా భారతి లో ఏర్పాటుచేసిన స్టాల్స్ ని మున్సిపల్ కమిషనర్ మేయర్ ప్రజా ప్రతినిధులు చూడడం జరిగింది టోల్ ఫ్రీ నెంబర్181,1098 ప్రదర్శించారు .ఈ కార్యక్రమం లో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్, పలుగురు కార్పొరేటర్స్, ఐబొ సరస్వతి, సిడిపిఓ సబిత, డిప్యూటీ కమిషనర్ వేణుమాధవ్ డి ఎం సి శ్రావణి టీఎంసీ మానస అంగన్వాడీ టీచర్స్, స్త్రీలు, మహిళలు పాల్గొన్నారు.


# వడ్లు, మక్కల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన బిజెపి పట్టణ అధ్యక్షులు



జగిత్యాల జిల్లా/ధర్మపురి, మే 25 (మెట్రో న్యూస్) : వడ్లు, మక్కల కొనుగోలు కేంద్రాలను ధర్మపురి బిజెపి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ సందర్శించారు. సోమవారం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో ధర్మపురి లోని వడ్లు, మక్కల కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వడ్ల, మక్కల రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని, వడ్ల మక్కల రైతులతో కలిసి ధర్మపురి తాసిల్దార్ ఆఫీస్ ను ముట్టడించారు. రైతుల పక్షాన ఆయన మాట్లాడుతూ గత రెండు నెలల నుంచి వడ్ల కొనుగోల జాప్యం పై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసారు. వరి కోసి వడ్లను కొనుకోలు కేంద్రంలో పోసి ఇప్పటికీ రెండు నెలలు అయినా కూడా జోకడం లేదు, మ్యాచర్ వచ్చినా కూడా జోకటం లేదు, భారదాను, సంచులు, సుత్తిల్లు లేదని లేవని మ్యాన్ పవర్ లేదని ఏదో ఒకటి సాకు చెప్తూ వస్తున్నారు, మ్యాచర్ వచ్చి జోకిన బస్తాలను తీసుకపోవడం లేదు, తీసుక వెళ్లిన బస్తాను డబ్బులు పడే సమయంలో ఒక రైతుకు ఒక బస్తా రెండు బస్తాల చొప్పున వడ్ల డబ్బులు కట్ చేస్తూ డబ్బులు వేస్తున్నారు. మరి ఇట్టి విషయంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్ రైతుల పక్షాన గత రెండు మూడు రోజుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వడ్లు,/మక్కలను వెంటనే కొనుగోలు చేసి ఎలాంటి కోతలు లేకుండా రైతు అకౌంట్లో డబ్బులు వేయాలని డిమాండ్ చేసారు. లేని ఎడల రైతుల పక్షాన రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరాసన కార్యక్రమాలు చేస్తామని భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు అప్పం శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుమందాస్ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు సుంకు మధుసూదన్, బీజేవైఎం నాయకులు మండలోజీ, సూరజ్, కార్యదర్శి కలకోట రాజు, కోశాధికారి సంఘీ రాజేష్, బీజేపీ,బీజేవైఎం నాయకులు, ఆనందాసు నవీన్ సోమ్ శెట్టి శివ సాయి, పూదరి పవన్, సోషల్ మీడియా ఇన్చార్జి కాశెట్టి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మయ్య కు హరిత మిత్ర అంతర్జాతీయ అవార్డు

వరంగల్ మే 25మెట్రో ఈవినింగ్స్ వరంగల్ నెక్కొండ మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన నల్లగొండ సమ్మయ్య గత కొన్ని సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తు సామాజిక భాధ్యతగా స్వచ్చందంగా నెక్కొండ మండలంతో పాటు పరిసర మండలాల్లో సైతం సుమారు యాభై ఎనిమిది వేల పైన స్వంత ఖర్చులతో మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించేందుకు కృషి చేసినందుకు సమ్మయ్య కు లూసియానా యూనివర్సిటీ (అమెరికా) వారు ఆదివారం పూణేలో యూనివర్సిటీ అధికారుల చేతుల మీదుగా హరిత మిత్ర అంతర్జాతీయ అవార్డు ను అందించారు.

## నర్సంపేట ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



మెట్రో న్యూస్ మే 25 వరంగల్ జిల్లా నర్సంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) కమిటీలో బీసీ లను గుర్తించి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి డైరెక్టర్లు గా 7 గురికి అవకాశం కల్పించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఎమ్మెల్యే కు అభినందనలతో పాటు కృతజ్ఞతలు తెలియజేశారు. డైరెక్టర్లు గా అవకాశం పొందిన లక్కర్సు రమేష్ (నర్సంపేట), కీసరి వెంకటేశ్వర్లు(నర్సంపేట), కొలిపాక రాజయ్య(కమ్మపెల్లి), జినుకల సంపత్(రామారం), దామెర రవీందర్(ఆకుల తండ) మహిళా డైరెక్టర్లు కత్తి చైతన్య, (లక్నెపెల్లి), దోని కీర్తన, (నర్సంపేట) లకు డ్యాగల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్, శీరంశెట్టి రాజేందర్ పెరక తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వాణి ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలి.

## రాష్ట్రవతరణ దినోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

**-జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్.**

నల్గొండ బ్యూరో, మెట్రో న్యూస్ ప్రజావాణి ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. జూన్ 2న నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలని చెప్పారు.

ప్రజావాణి సందర్భంగా సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో ఎప్పటిలాగే ఆయన సమీక్షిస్తూ ప్రజావాణి ఫిర్యాదులు జాప్యం లేకుండా పరిష్కరించాలన్నారు. అలాగే డివిజన్ స్థాయిలో నిర్వహించే ప్రజావాణి పకడ్బందీగా నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని, ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరిస్తే ప్రజలకు సులభంగా ఉంటుంది, ప్రయాస తగ్గుతుందన్నారు ప్రజావాణి ఫిర్యాదులతో పాటు, సీఎం కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులు, ఇతర ఫిర్యాదులను ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అధికారులు పరిష్కారం చేయాలన్నారు.

జూన్ 2న నిర్వహించనున్న వేడుకల ఏర్పాట్లపై సమీక్షిస్తూ జూన్ 2 కు అవసరమైన ఏర్పాట్లు ముందే సిద్ధం చేసుకోవాలని చెప్పారు. స్టేజ్ ,డయాస్ ,టెంట్,తాగునీరు, ఇతర అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సంవత్సరం ఎండలు ఎక్కువగా ఉన్నందున సాధ్యమైనంత త్వరగా కార్యక్రమాన్ని ముగించే ఏర్పాటు చేయాలని చెప్పారు. జూన్ 2 నాటి ముఖ్య అతిథి సందేశానికి అవసరమైన నివేదికలను ఆయా శాఖలు తక్షణమే సిపిఒకు



సమర్పించాలని చెప్పారు. ప్రోటోకాల్ ప్రకారం అవసరమైన సీటింగ్ ఏర్పాటు చేయాలని, రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ శాఖల ద్వారా శకటాల ఏర్పాటు, స్టాల్సు నిర్వహణ చేపట్టాలన్నారు. అలాగే స్టాల్స్ లో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా ప్రదర్శించాలని చెప్పారు. ప్రజాపాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం. నుండి నిర్వహించనున్న మహిళా శిశు సంక్షేమ వారోత్సవాలను విజవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి విజయవంతం చేయాలని చెప్పారు. జూన్ 1న నిర్వహించే సామూహిక గృహప్రవేశాలకు అవసరమైన ఏర్పాటు చేయాలని తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అందరు జిల్లా అధికారులు వారి సిబ్బందితో సహా హాజరు కావాలన్నారు.

ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 46 ఫిర్యాదులు, ఇతర శాఖలకు 57 ఫిర్యాదులు ,మొత్తం 103 దరఖాస్తులు ప్రజావాణిలో ప్రజలు సమర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ యూనిక్ డిజెబిలిటీ ఐడి పై రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.

రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, సిపిఓ శ్రీనివాస్ నాయక్, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.పరిస్థితుల్లోనూ జూన్ 5 లోపు పూర్తి కొనుగోలు ప్రక్రియ ముగించాలని వారు హామీ ఇచ్చారు.

నేను మీకు మాటిస్తున్నా అని ఎమ్మెల్యే అన్నారు.

నేను మాటిస్తే తప్పనని మీ అందరికీ తెలుసు. కాబట్టి రైతు సోదరులెవరూ అధైర్యపడవద్దు, ధర్నాలు చేయవద్దు. ఏ సమస్య వచ్చినా వెంటనే క్యాంపు ఆఫీస్ నంబర్ 9000133131 కు ఫోన్ చేయండి. అరగంటలో సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానన్నారు.

రైతుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ మీతోనే ఉంటాను.

## జర్నలిస్టులకు అండగా ఉండేది టి యు డబ్ల్యూ జె, ఐజేయు

**టీయూడబ్ల్యూజే, ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు**



మెట్రో న్యూస్,(మే25) సూర్యాపేట ప్రతినిధి: జర్నలిస్టులను కష్టకాలంలో ఆదుకొని, వారి సమస్యలను పరిష్కరించి జర్నలిస్టులకు అండదండగా ఉండేది కేవలం టియుడబ్ల్యూజె, ఐజేయు నని టీయూడబ్ల్యూజే, ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దోసపాటి అజయ్ కుమార్, ధర్మ గంట తెలుగు దినపత్రిక జిల్లా స్టాపర్ మామిడి శంకర్, స్థానికం తెలుగు దినపత్రిక జిల్లా స్టాపర్ అజ్మీర విక్రమ్ నాయక్, మామిడి రవి, వెంకన్న, తదితరులు టి యు డబ్ల్యూ జే ఐజేయులో సభ్యత్వం తీసుకున్న సందర్భంగా మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి, హెల్త్ కార్డులు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అక్రిడిటేషన్ కార్డులతో పాటు జర్నలిస్టుకు కూడా అవసరమైన అన్ని రకాల సదుపాయాల కోసం అతిపెద్ద సంఘం అయిన టీయూడబ్ల్యూజే ఐజేయు కృషి చేస్తుందని వివరించారు. కల్లబొల్లి కబుర్లు చెబుతూ చీలికలు పేలికలు అవుతున్న సంఘాలు, గుర్తింపు లేని సంఘాలు, అధికారిక గుర్తింపు కోల్పోయిన సంఘాల వారు చెప్పే మాయమాటలకు జర్నలిస్టులు మోసపోవద్దని హితవు పలికారు. జర్నలిస్టుల కోసం కొట్లాడే దమ్మున్న ఏకైక సంఘం టి యు డబ్ల్యూ జే ఐజేయు మాత్రమే అని స్పష్టం చేశారు. టీయూడబ్ల్యూజె, ఐజేయు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు డాక్టర్ కృష్ణ బంటు మాట్లాడుతూ జిల్లాలో టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యత్వ క్యాంపెయిన్ కు అనూహ్య స్పందన లభిస్తుందని, మరో రెండు రోజుల్లో సభ్యత కార్యక్రమం ముగుస్తున్నందున ఇంకా ఎవరైనా జర్నలిస్టులు టీయూడబ్ల్యూజే ఐజేయు సంఘంలో చేరాలనుకుంటే జిల్లా, ఆయా మండలాల బాధ్యులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బత్తుల మల్లికార్జున్, రెబ్బ విజయకుమార్, జిల్లా నాయకులు పులుసు నాగరాజు, సుంకర పోయిన వెంకటయ్య, కందుల నాగరాజు, తండు వెంకన్న, షేక్ రషీద్, ఉయ్యాల నర్సయ్య, లింగాల సాయిబాబా, దుర్గం బాలు, వెంకన్న, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజావాణి దరఖాస్తులు 92**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



మెట్రో న్యూస్, సూర్యాపేట ప్రతినిధి: ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. అధికారులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు.

సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 54 దరఖాస్తులు, డిఆర్డిఏ 7, డీపీఓ 5, ల్యాండ్ రికార్డ్స్ 4, డిడబ్ల్యుఓ 3, మిగిలిన 19 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 92 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్డిఓ సన్యాసయ్య, హౌసింగ్ పీడీ సిద్ధార్థ్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ లో "కూరెళ్ళ పద్యాలు" హర్షణీయం



వలిగొండ మెట్రో న్యూస్ "పద్మశ్రీ "పురస్కార గ్రహీత ఆచార్య డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య రాసిన పద్యాలను ప్రథమ ఇంటర్మీడియట్ తెలుగు పాఠ్యపుస్తకంలో పొందుపరచడం హర్షణీయం. వలిగొండ పట్టణ కేంద్రంకు చెందిన ఆత్మీయభారతి సాహిత్య సంస్థ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ కవి రెబ్బ మల్లికార్జున్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూఎ కూరెళ్ళ రాసిన విఠలేశ్వర శతకంలోని పద్యాలను ఇంటర్ తెలుగు పాఠ్య పుస్తకం లో చేర్చినందుకు ఇంటర్మీడియట్ బోర్డు పాఠ్యపుస్తక సంపాదక వర్గానికి రెబ్బ మల్లికార్జున్ శుభాకాంక్షలు తెలిపారు. కూరెళ్ళ రాసిన "విఠలేశ్వర శతకం" పై తాను మద్రాస్ విశ్వవిద్యాలయం నుండి పరిశోధన చేసి 2007లో ఎం.ఫిల్ పట్టా పొందానని, అది ఉత్తమ పరిశోధన గ్రంథంగా ఎంపికైందని సంతోషం వ్యక్తం చేశారు. తెలుగు సాహిత్యంలో ఈ విఠలేశ్వర శతకానికి మంచి గుర్తింపు పొందిందని అన్నారు.

## తీవ్ర ఎండలు, వడగాలుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

ఖమ్మం మెట్రో ఈవెనింగ్ మే-25 :జిల్లాలో తీవ్ర ఎండలు, వడగాలులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు అవుతున్నందున, ముఖ్యంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచించారు.

వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎండ తీవ్రత వల్ల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉండడంతో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజలు తరచుగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం అధికంగా ఉండే పండ్లను తీసుకోవాలని తెలిపారు.

బయటకు వెళ్లే సమయంలో గొడుగు, టోపీ, తడి గుడ్డ వంటివి ఉపయోగించాలని, పలుచటి, లేత రంగు దుస్తులు ధరించాలని సూచించారు. వీలైనంత వరకు చెట్ల నీడలో లేదా చల్లని ప్రదేశాల్లో విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు.భారీ భోజనాలు, మద్యం, కాఫీ వంటి డీహైడ్రేషన్‌కు కారణమయ్యే పానీయాలను నివారించాలని, చిన్నపిల్లలను వృద్ధులను ఎండలో ఎక్కువసేపు ఉంచవద్దని కలెక్టర్ హెచ్చరించారు. అలాగే పార్క్ చేసిన వాహనాల్లో పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒంటరిగా వదిలి పెట్టవద్దని సూచించారు.

వడదెబ్బ లక్షణాలైన అధిక జ్వరం, తలనొప్పి, తల తిరగడం, వాంతులు, అలసట, చెమట ఆగిపోవడం, స్పృహ కోల్పోవడం వంటి సమస్యలు కనిపిస్తే వెంటనే బాధితులను చల్లని ప్రదేశానికి తరలించి, చల్లటి నీటితో శరీరాన్ని తడపాలని తెలిపారు. ఓఆర్ఎస్ ద్రావణం ఇవ్వాలని, అవసరమైతే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు.ప్రజలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులు పూర్తి చేయాలి.

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**వచ్చే వర్షాకాలానికే బేతుపల్లి చెరువుకు గోదావరి జలాలు చేరాలి**

**డిస్ట్రిబ్యూటరీ కాలువల భూసేకరణలో రైతులు, ప్రజాప్రతినిధులు సహకరించాలి**



ఖమ్మం మెట్రో ఈవెనింగ్ మే 25:ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులను ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామంలో నిర్మాణంలో ఉన్న యాతాలకుంట టన్నెల్ ను సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు దివాకర్ టిఎస్, అంకిత్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ లను వెంట తీసుకొని మంత్రి స్వయంగా ట్రాక్టర్ నడుపుకుంటూ టన్నెల్ లోపలికి వెళ్లి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందించడం ఇక్కడి ప్రజల చిరకాల స్వప్నమని అన్నారు. ఏటూరునాగారం నుంచి పాపికొండల వరకు గోదావరి పరివాహక ప్రాంతం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఆ జలాలను వినియోగించు కోలేకపోయామని తెలిపారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఖమ్మం సరిహద్దుల వరకు వచ్చినా సిల్ట్ సమస్యలు, ఇతర ప్రాంతాల ఆయకట్టు కారణంగా జిల్లాకు నీరు అందలేదని అన్నారు.

నాగార్జునసాగర్ ఎడమ కాలువ కొంత మేర ఉపశమనం ఇచ్చినా, ఖమ్మం జిల్లా ఎత్తైన ప్రాంతంలో ఉండటంతో గోదావరి జలాలను వినియోగించుకోవాలంటే లిఫ్ట్ ఇరిగేషన్ మాత్రమే మార్గమని తెలిపారు. ఎన్టీఆర్ హయాం నుంచి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ప్రతి ముఖ్యమంత్రిని ఖమ్మం జిల్లాకు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని కోరుతూ పోరాడానని పేర్కొన్నారు. 1997-98లో నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం రైట్ లైన్ కెనాల్ వరకు లిఫ్ట్ పనులను రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేశామని, అదే సమయంలో దేవాదుల, దుమ్ముగూడెం లిఫ్ట్ ప్రాజెక్టులను ప్రతిపాదించామని తెలిపారు. నిధుల కొరత కారణంగా అప్పట్లో దేవాదుల ప్రాజెక్ట్ మాత్రమే ప్రారంభమైందన్నారు. వైఎస్సార్ హయాంలో దుమ్ముగూడెం ప్రాజెక్టును ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్ పేర్లతో తీసుకువచ్చారని, రాష్ట్ర విభజన అనంతరం ఇందిరాసాగర్ హెడ్‌వర్క్స్ ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిపోవడంతో పాటు అవసరమైన అనుమతులు కూడా లేకపోవడంతో ప్రాజెక్ట్ ముందుకు సాగలేదని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం అప్పటి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి దుమ్ముగూడెం ప్రాజెక్టును ముందుకు తీసుకువచ్చామని, ఈ ప్రాంతానికి శ్రీ సీతారాములతో ఉన్న అనుబంధం కారణంగా దీనికి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అని పేరు పెట్టామని తెలిపారు. 2016లో 13 వేల కోట్ల పరిపాలనా అనుమతులు వచ్చినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో పనులు చాలా నెమ్మదిగా సాగాయని అన్నారు. 100 కిలోమీటర్ల ప్రధాన కాలువ, మూడు పంప్ హౌస్‌లు మాత్రమే పూర్తయ్యాయని, ప్రస్తుతం నాలుగో పంప్ హౌస్ పనులు కొనసాగు తున్నాయని, వాటిని పూర్తి చేస్తామని చెప్పారు. సత్తుపల్లి ట్రంక్‌లో భాగమైన యాతాలకుంట టన్నెల్ ద్వారానే ప్రధాన కాలువ నుంచి నీరు సరఫరా అవుతుందని వివరించారు.గత ప్రభుత్వం టన్నెల్ నిర్మించాలా, పైపులైన్ వేయాలా అనే విషయంలో నిర్ణయం తీసుకోలేదని, భద్రాచలం పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఒత్తిడి తీసుకువచ్చి పెండింగ్ పనులను ప్రారంభించామని తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై 10 వేల కోట్లు ఖర్చు చేశామని, మరో 7 నుంచి 8 వేల కోట్లు వెచ్చిస్తే కాలువల పనులు పూర్తి చేసి ప్రాజెక్టును పూర్తి స్థాయిలో పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు.యాతాలకుంట టన్నెల్ పనులు 16 నెలల క్రితం ప్రారంభమై, ఏజెన్సీ అధికారులు రాత్రింబవళ్లు కష్టపడి టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేశారని అభినందించారు. టన్నెల్ లైనింగ్ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని, రెండు వైపులా పనులు వేగవంతం చేయాలని సూచించారు. వచ్చే వర్షాకాలానికే యాతాలకుంట టన్నెల్ ద్వారా గోదావరి జలాలు బేతుపల్లి చెరువుకు చేరాలనేది తన కోరిక అని అన్నారు.

ప్రధాన కాలువ భూసేకరణ పూర్తి చేసిన కలెక్టర్ లకు మంత్రి అభినందనలు తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల కోసం ఇంకా 11వేల ఎకరాల భూమి అవసరమని, భూసేకరణపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గత ప్రభుత్వం డిస్ట్రిబ్యూటరీ కాలువలను నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం సవరించిన అంచనాలకు ఆమోదం తెలిపిందని తెలిపారు. మొదట పినపాక, తరువాత కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాలకు ఈ ఏడాదిలోనే ప్రయోజనం చేకూరుతుందని, కాలువల పనులు త్వరగా పూర్తవ్వాలంటే ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు రైతులతో సమన్వయం చేసి భూసేకరణకు సహకరించాలని కోరారు. యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులు ఆగస్టు 15లోపు పూర్తి చేయాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే ఎమ్మెల్యేలు, కలెక్టర్ల దృష్టికి తీసుకురావాలని ఏజెన్సీకి సూచించారు. భూమి ఇచ్చిన రైతులకు మంచి పరిహారం అందిస్తున్నామని, ప్రాజెక్ట్ కోసం రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మొత్తం 7 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, జూలూరుపాడు టన్నెల్ పూర్తైతే పాలేరు వరకు గోదావరి జలాలు చేరుతాయని, ఖమ్మం జిల్లాలో మొత్తం 10 లక్షల ఎకరాలు సాగునీటి పరిధిలోకి వస్తాయని మంత్రి తెలిపారు.

జూలూరుపాడు టన్నెల్ టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందని, యాతాలకుంట టన్నెల్ లైనింగ్ అనంతరం జూలూరుపాడు టన్నెల్ పనులు వేగవంతం అవుతాయని అన్నారు. భూసేకరణ సమస్యలను త్వరగా పరిష్కరించి పనులు పూర్తి చేయాలని సూచించారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల పనులు స్థానిక ఎమ్మెల్యేలు, రైతుల సహకారంపైనే ఆధారపడి ఉన్నాయని చెప్పారు.దకేంద్ర ప్రభుత్వం కేవలం కనీస మద్దతు ధర ప్రకటిస్తోందే తప్ప పంటలను కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రైతుల సమస్యలను రాజకీయాలకు ఉపయోగించు కోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి వసుంధర, ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి.జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

**ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం మెట్రో ఈవెనింగ్ మే 25:ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.వేంసూరు మండలం భీమవరం గ్రామానికి చెందిన కంచపోగు సురేష్ తన కుమారుడు అభిషేక్ కు బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారికి రాస్తూ నిబంధన ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం, అల్లిపురం గ్రామానికి చెందిన పి.భవాని తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పిడి హౌసింగ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఏన్కూరు మండలం తిమ్మారావుపేట గ్రామానికి చెందిన ఆంజనేయులు తన తాతగారికి సర్వే నెంబర్ 30 లో 9 ఎకరాల 38 గుంటలు భూమి ఉందని, అందులో నాలుగు ఎకరాల 38 గుంటల భూమి వేరే వ్యక్తి మీద పట్టా అయిందని అది రద్దు చేసి తమ భూమి తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణ సీఎం కార్యాచరణ...

### ఎమ్మెల్యే. మధుసూదన్ రెడ్డి. జిల్లా కలెక్టర్, మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సు ప్రారంభం.




మెట్రో న్యూస్, మూసాపేటప్రజా పాలన ఉ ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల్లో దేవరకద్ర ఎమ్మెల్యే . మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. మూసాపేట్ మండల ఎమ్మార్వో కార్యాలయం వద్ద మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇందిరా మహిళా శక్తి పథకం కింద మంజూరైన ఆర్టీసీ బస్సును జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సాధికారతే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా పాలన ఉ ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 25 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళా వారోత్సవాలనుప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారతను పెంపొందించే లక్ష్యంతో ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళలను,పారిశ్రామికవేత్తలుగా, సంపద సృష్టికర్తలుగా తీర్చిదిద్దుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ ఇందిరమ్మ ఇండ్లను మహిళల పేరుమీదే మంజూరు చేస్తున్నామని తెలిపారు. మహిళలు వ్యాపార రంగంలో రాణించేలా ప్రభుత్వం పెట్రోల్ బంకులు కేటాయిస్తోందని, కొత్తకోట మండలం మిరాసపల్లి వద్ద మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌కు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు.ఆర్టీసీలో వెయ్యి బస్సులను మహిళా సంఘాలకుఅందజేస్తున్నామని, అలాగే వడ్డీలేని రుణాలు, సోలార్ యూనిట్లు, ఇందిరమ్మ క్యాంటీన్ల ద్వారా మహిళలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసినా, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, రూ.500కే గ్యాస్ సిలిండర్, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్ల వంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను ప్రపంచంతో పోటీ పడే రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజల ఆశీస్సులు ప్రభుత్వంపై కొనసాగాలని ఎమ్మెల్యే జియంఆర్ కోరారు.

### నేడు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం.

### హాజరు కానున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.

మెట్రో న్యూస్ అచ్చంపేట (మే 25):నేడు మంగళవారం అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మురళి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక అంగరేకుల శేఖర్ అయ్య ఫంక్షన్ హాల్లో జరిగే కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అచ్చంపేట మున్సిపల్ ప్రత్యేక అధికారి జేసి దేవ సహాయం హాజరుకానున్నారని తెలిపారు. 7961 మంది మహిళలకు చీరల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

## ప్రజావాణికి 99 ఫిర్యాదులు

జోగులాంబ గద్వాల, మే 25(మెట్రో న్యూస్) : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 99 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) తో పాటు, అదనపు కలెక్టర్ నర్సింగరావు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి
లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ మధుమోహన్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ప్రజావాణిలో సమస్యలు నిర్భయంగా తెలియజేయండి - జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు.

గద్వాల మే 25(మెట్రో న్యూస్):గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు సూచించారు.ప్రజల ఫిర్యాదులను చట్టపరంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల నుండి మొత్తం 22 ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించారు.అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రతి ఫిర్యాదుపై చట్టబద్ధంగా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే కేసుల పురోగతిని బాధితులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడం లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పనిచేస్తోందన్నారు.ఫిర్యాదుదారు లతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు.ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి వాటి పరిష్కార ప్రక్రియను నిరంతరం సమీక్షిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని ఎస్పీ తెలిపారు.

# రైతులకు న్యాయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది.

### రైతులకు న్యాయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది.

### రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు.

### రైస్ మిల్లుల పై మంత్రి జూపల్లి ఆగ్రహం.

### అన్‌లోడ్ జాప్యంపై కఠిన హెచ్చరికలు.






నాగర్‌కర్నూల్ బ్యూరో:----(మెట్రో న్యూస్:మే 25) రాష్ట్రంలో ప్రతి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. వరి ధాన్యం అన్‌లోడ్‌లో జాప్యం, రైతులపై తాలుఉతరుగు పేరుతో అక్రమాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.

నాగర్‌కర్నూల్ జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు మంత్రి సోమవారం ఆకస్మికంగా రైస్ మిల్లులను తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్తో కలిసి జిల్లా కేంద్రంలోని సత్యసాయి రైస్ మిల్లు,చందుబట్ల ప్రాంతంలోని శ్రీ వెంకటేశ్వర అగ్రో ఇండస్ట్రీస్‌ను సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వలు,అన్‌లోడింగ్ ప్రక్రియలను పరిశీలించారు.తనిఖీల సమయంలో రైస్ మిల్లుల వద్ద వరి ధాన్యం లోడుతో లారీలు రోజుల తరబడి నిలిచిపోవడం గమనించిన మంత్రి మిల్లర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని సమయానికి అన్‌లోడ్ చేయకుండా ఆలస్యం చేయడం వల్ల తీవ్ర నష్టం జరుగుతోందని మండిపడ్డారు.కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికే ధాన్యం నిల్వలు పేరుకుపోతుండగా,మిల్లుల్లో సరైన సమన్వయం లేకపోవడం సమస్యను మరింత తీవ్రమం చేస్తోందన్నారు.రైస్ మిల్లుల యాజమాన్యాలను నేరుగా ప్రశ్నించిన మంత్రి,ధాన్యం అన్‌లోడ్ ప్రక్రియలో ఎందుకు జాప్యం జరుగుతోంది? రైతుల లారీలు రోజులు తరబడి ఎందుకు నిలిపివేస్తున్నారు?" అంటూ వివరణ కోరారు.తాలు,తరుగు పేరుతో రైతులను మోసం చేసే ప్రయత్నాలు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కొనుగోలు కేంద్రాల పరిస్థితిని సమీక్షించిన మంత్రి, ధాన్యం నిల్వలు అధికమవడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యం తరలింపులో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులకు కూడా మంత్రి కీలక సూచనలు చేశారు.రైస్ మిల్లులు, గోదాముల వద్ద ప్రతి లారీ సమయానికి అన్‌లోడ్ అయ్యేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని ఎస్పీని ఆదేశించారు. అవసరమైతే ప్రత్యేక పోలీస్ నిఘా ఏర్పాటు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.మంత్రి జూపల్లి మాట్లాడుతూ,రైతులకు నష్టం కలిగించే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదు.కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం పేరుకుపోకుండా వెంటనే మిల్లులకు తరలించి అన్‌లోడ్ చేయాలి.ప్రతి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు, రవాణా, అన్‌లోడింగ్ ప్రక్రియలను వేగవంతం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యం ఎక్కడా నిల్వలుగా పేరుకుపోకుండా తక్షణమే రైస్ మిల్లులకు తరలించేలా అన్ని శాఖల మధ్య సమన్వయం బలోపేతం చేస్తున్నామని చెప్పారు.మిల్లుల వద్ద అన్‌లోడింగ్‌లో జాప్యం జరగకుండా తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బందిని ప్రత్యేకంగా నియమిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి ధాన్యం లారీ కదలికను రియల్‌టైమ్‌లో పర్యవేక్షించే విధంగా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని వెల్లడించారు.రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా చూడటం జిల్లా యంత్రాంగం ప్రధాన బాధ్యత అని పేర్కొన్న కలెక్టర్,తాలుఉతరుగు అంశాల్లో పారదర్శకత కోసం స్పష్టమైన మార్గదర్శకాలు అమలు చేస్తున్నామని, అక్రమాలు తేలితే కఠిన చర్యలు తప్పవని మిల్లర్లకు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్, డీఎస్పీ శ్రీనివాసులు, పౌరసరఫరాల శాఖ అధికారులు, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి తగ్గిన పిర్యాదులు




మెట్రో న్యూస్, నారాయణఖేడ్: ఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఎన్.ఉమా హారతి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణికి గత 3 వారాలకంటే సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి పిర్యాదులు తగ్గాయి.ఖేడ్ లో సబ్ కలెక్టర్ ఉమాహారతి ఆధ్వర్యంలో ప్రారంభమైన ప్రజావాణిలో మొదటి రెండు వారాలు 23,24 పిర్యాదులు, 3 మరియు 4వ వారం కేవలం 14,13 పిర్యాదులు మాత్రమే వచ్చాయి.ప్రజావాణిలో ఎక్కువ పిర్యాదులు భూమికి సంబంధించినవే రావడం విశేషం. నాగల్గిద్ద మండలం ఔదత్ పూర్ గ్రామానికి చెందిన రహీం అనే వ్యక్తి 12,15 సర్వే నంబర్లలోని అసైన్డ్ భూమి మదర్ ఇండియా అనే ఫార్మ్ ల్యాండ్ యజమాని రెవిన్యూ అధికారులతో కుమ్మకై రిజిస్ట్రేషన్ చేసుకొని 3 ఏళ్ళు అవుతున్న చర్యలు తీసుకోలేరంటు పిర్యాదు చేశారు. ప్రజావాణిలో వచ్చిన పిర్యాదులను సబ్ కలెక్టర్ వెంటనే సంబంధిత శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి పరిష్కారానికి కృషి చేస్తున్నారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 13 పిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసీల్దార్లు, ఇరిగేషన్,వ్యవసాయ, ఆరోగ్య & వైద్య, విద్య,సివిల్ సప్లైస్, సోషల్ వెల్ఫేర్, ఎక్సైజ్,అగ్నిమాపక,పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొని, ప్రజల నుండి స్వీకరించబడిన వినతులను పరిశీలించారు.ఒబంధిత శాఖల అధికారులు స్వీకరించిన వినతులపై తక్షణ చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు.

# ప్రకృతి పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

### -రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

### పర్యావరణ పరిరక్షణతోనే భావితరాలకు భద్రమైన భవిష్యత్

### -రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



మెట్రో న్యూస్ సంగారెడ్డి బ్యూరో:అడవుల నరికివేత, పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో వాతావరణంలో అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయని, ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో రూ.1.44 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన జిల్లా అటవీశాఖ కార్యాలయ భవనాన్ని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, టిజిఐఐసి చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ఉ ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వన మహోత్సవ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా బొంతపల్లి సమీపంలో "అమృతవనం", "హరితవనం" పేర్లతో రెండు ఆధునిక ఎకో పార్కులను అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. సంగారెడ్డి, పరిసర ప్రాంతాల ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ప్రకృతి అందాలను ఆస్వాదించేలా పార్కుల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించినట్లు మంత్రి తెలిపారు. పర్యాటకుల స్పందన ఆధారంగా 'నైట్ స్టే' సౌకర్యాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అడవుల సంరక్షణ కోసం అటవీశాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని, రిజర్వ్ ఫారెస్టుల చుట్టూ పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసి అడవి జంతువులు గ్రామాల్లోకి రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్వరలోనే నారాయణఖేడ్, జహీరాబాద్‌తో పాటు జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో కూడా ప్రకృతి వనాల ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని సంరక్షించడం ద్వారా ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. ప్రకృతి సంపదను సంరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణ ద్వారానే భావితరాలకు భద్రమైన భవిష్యత్ అందించగలమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వన మహోత్సవ కార్యక్రమాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటడం, ప్రకృతి వనాలను అభివృద్ధి చేయడం జరుగుతోందని తెలిపారు. సంగారెడ్డి జిల్లా బొంతపల్లి వద్ద ఏర్పాటు చేసిన అమృతవనం, హరితవనం వంటి ఎకో పార్కులు ప్రజలకు ప్రకృతి సౌందర్యాన్ని చేరువ చేయడంతో పాటు పర్యావరణ సమతుల్యతకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి, సంగారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ వనిత సంతోష్, జిల్లా అటవీశాఖ అధికారి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నా

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు

### -అడిషనల్ కలెక్టర్ సంగీత



మెట్రో న్యూస్ సంగారెడ్డి బ్యూరో:ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సత్వరంగా, పారదర్శకంగా పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అడిషనల్ కలెక్టర్ సంగీత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా, నిర్ణీత గడువులోగా చర్యలు పూర్తి చేయాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంగీత ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వివరాలు తెలుసుకుని సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో డివిజన్ వారీగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 102 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో కలెక్టరేట్‌కు 44, సంగారెడ్డి డివిజన్‌కు 17, ఆందోల్ డివిజన్‌కు 07, నారాయణఖేడ్ డివిజన్‌కు 16, జహీరాబాద్ డివిజన్‌కు 18 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెట్రో ఈవెనింగ్స్
METRO EVENINGS
epaper.metroevenings.com
ఆదిలాబాద్-నిజామాబాద్
మంచిర్యాల | కామారెడ్డి
ఆసిఫాబాద్
నిర్మల్
తేది : మంగళవారం మే, 25 2026


## పది రోజుల్లో నాలుగు సార్లు పెట్రోల్,డీజిల్ ధరల పెంపు

### -సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు : ఆర్ ఎస్ పి



నిజామాబాద్, మే 25( మెట్రోన్యూస్ ) పెట్రోల్, డీజిల్ ధరలను పది రోజుల వ్యవధిలోనే నాలుగు సార్లు పెంచడం ద్వారా కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతోందని రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్ ఎస్ పి ) జిల్లా కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు నాందేవ్ వాడలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్పీ జిల్లా కన్వీనర్ కటారి రాములు మాట్లాడుతూ.. ఇప్పటికే పెరిగిన ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం వరుసగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం దారుణమన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల సమయంలో ప్రజలపై ఇంధన భారాన్ని మోపబోమని చెప్పిన కేంద్ర ప్రభుత్వం, ఎన్నికలు ముగిసిన వెంటనే ధరలు పెంచడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు పెరిగినప్పుడు ఆ భారాన్ని ప్రభుత్వం భరిస్తామని పెద్ద ఎత్తున ప్రచారం చేసిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు ఆ భారాన్ని పూర్తిగా ప్రజలపై మోపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో రవాణా ఖర్చులు పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు కూడా భారీగా పెరుగుతున్నాయని అన్నారు.

ప్రస్తుతం కూలీలు, రైతులు, చిన్న వ్యాపారులు, ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించి, పెట్రోల్ ఉ డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజా సంఘాలతో కలిసి ఆర్ఎస్పీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్.నిజాముద్దీన్, దుబ్బాక కిషన్ లు పాల్గొన్నారు.

## కార్మికులకు కార్మిక కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం

# అందించడమే సింగరేణి లక్ష్యం

**మందమర్రి జియం రాధాకృష్ణ**

మెట్రో న్యూస్, రామకృష్ణాపూర్ : మే 25/2026. సింగరేణి కార్మికులకు కార్మికుల కుటుంబ సభ్యులకు మెరుగైన నాణ్యత గల వైద్య సేవలు అందించడమే సింగరేణి లక్ష్యమని మందమర్రి ఏరియా జిఎం రాధాకృష్ణ అన్నారు.

సింగరేణి మందమర్రి ఏరియా మల్టీ డిపార్ట్మెంట్ సమావేశం సందర్భంగా రామకృష్ణాపూర్ ఏరియా ఆస్పత్రిలో ఆయన సోమవారం మాట్లాడుతూ.... కార్మికులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. రోగులకు అత్యుత్తమ శ్రేణి, చికిత్సను అందించడం లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. రోగుల భద్రత విషయంలో ఎక్కడ రాజీ పడకుండా తగిన జాగ్రత్తలు వహించాలని స్పష్టం చేశారు.రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రికి ఒక చరిత్ర ఉందని దానిని వైద్యులు, పారామెడికల్ సిబ్బంది కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ సిహెచ్ అశోక్, డీజీఎం ఐ ఈ డి కిరణ్ కుమార్, ఏరియా హాస్పిటల్ డివైసిఎంఓ మధు కుమార్, ఐడి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యామ్, హాస్పిటల్ వైద్య సిబ్బంది,పారా మెడికల్ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.




## నర్సింగ్ ఆఫీసర్గా రామకృష్ణాపూర్ వాసి మున్నంగి కీర్తి




శ మెట్రో న్యూస్, రామకృష్ణాపూర్:మే 25/2026.రామకృష్ణాపూర్‌కు చెందిన మున్నంగి డేవిడ్‌సన్ రాణి దంపతుల మూడవ కుమార్తె మున్నంగి కీర్తి ప్రభుత్వ నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగాన్ని సాధించి కుటుంబానికి, స్వగ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఇటీవల ఆమె ఆరోగ్య శాఖ మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకుంది.ఆమె తండ్రి మున్నంగి డేవిడ్‌సన్ సింగరేణి సంస్థలో మందమర్రి వర్క్‌షాప్‌లో ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తున్నారు. ఉద్యోగంతో పాటు సంగీత రంగంలో కూడా విశేష ప్రతిభ కనబరిచారు. ప్రముఖ కీబోర్డ్ వాద్యకారుడు, గాయకుడిగా అనేక సంగీత పోటీల్లో పాల్గొని సింగరేణి కోల్‌ఫీల్డ్ పోటీలలో బంగారు పతకాలు సహా అనేక బహుమతులు అందుకున్నారు.

ఆమె తల్లి రాణి కూడా మంచి గాయని. ఈ దంపతులు కలిసి అనేక సంగీత కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. సంగీత రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన ఈ కుటుంబం నుంచి ఇప్పుడు వారి మూడవ కుమార్తె ప్రభుత్వ నర్సింగ్ ఆఫీసర్‌గా ఎంపిక కావడం కుటుంబ సభ్యులు, బంధువులు ప్రాంత ప్రజలకు ఆనందాన్ని కలిగించింది.మున్నంగి కీర్తి రామకృష్ణాపూర్‌లోని తవక్కల్ పాఠశాలలో విద్యను పూర్తిచేసి, అనంతరం కరీంనగర్‌లోని చల్మెడ ఆనందరావు ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో బి.ఎస్సి నర్సింగ్ విద్యను అభ్యసించింది. అనంతరం యశోద, కిమ్స్ ఆసుపత్రుల్లో నర్సింగ్ ఎడ్యుకేటర్‌గా సేవలందించింది. 2025లో నిర్వహించిన ప్రభుత్వ నర్సింగ్ ఆఫీసర్ పరీక్షలో మొదటి ప్రయత్నంలోనే విజయాన్ని సాధించింది.

## ప్రజావాణిలో 138 దరఖాస్తులు

కామారెడ్డి మే 25 (మెట్రో న్యూస్)ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 138 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.

ప్రజలు తమ సమస్యలను నేరుగా జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చి వినతిపత్రాలు సమర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఇస్తూ, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజావాణికి వచ్చిన అర్జీలలో భూ సమస్యలు, పింఛన్లు, ఉపాధి, ధాన్యం కొనుగోళ్లు, కుటుంబ సమస్యలు, సంక్షేమ పథకాలకు సంబంధించిన వినతులు ఉన్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్ , ఎన్ వి గిరి, బాన్సువాడ, ఎల్లారెడ్డి ఆర్డీవోలు, జడ్పీ సీఈవో చందర్, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 177 ఫిర్యాదులు

నిజామాబాద్, మే 25 ( మెట్రోన్యూస్ )ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 177 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, వి.భుజంగరావుతో పాటు ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ,



డీఆర్ఓ బి.గీత, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు సాగు చేయాలి

### -రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి




నిజామాబాద్, మే 25 ( మెట్రోన్యూస్ )వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకు మేలైన పంటలు సాగు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి రైతులకు పిలుపునిచ్చారు. ఖరీఫ్ సీజన్ ను పురస్కరించుకుని సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ కు సరిపడా ఎరువులు, విత్తనాల పంపిణీపై చర్చించి, అధికారులకు సూచనలు చేశారు. అనంతరం ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ఈసారి ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా కురుస్తాయని వాతావరణ శాఖ సూచనలు చేసినందున, తక్కువ నీటి వినియోగం అవసరం అయ్యే స్వల్పకాలిక పంటలను సాగు చేయాలని రైతులను కోరారు. కేవలం వరి పంటకే పరిమితం కాకుండా జొన్న, మొక్కజొన్న, పొద్దు తిరుగుడు వంటి పంటలను సాగు చేయాలని హితవు పలికారు. అధిక దిగుబడిని అందించే నాణ్యమైన విత్తనాలను వినియోగించాలని, మేల్ సీడ్ ను వాడవద్దని సూచించారు.

యువత కోసం ప్రత్యేకంగా శిక్షణ తరగతులు

యువత విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా జిల్లా కేంద్రంలోని న్యాక్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి శిక్షణ తరగతుల ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. సాంకేతిక విద్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తు చేశారు. మూడు నెలల పాటు ఈ శిక్షణ ఉంటుందని, యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ తోడ్పాటును

# సద్వినియోగం చేసుకోవాలి







### -అద్దె బస్సుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

### -పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్, మే 25 ( మెట్రోన్యూస్)ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే మహోన్నత సంకల్పంతో మహిళల అభ్యున్నతి కోసం విస్తృత కార్యక్రమాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహిళా సంక్షేమ వారోత్సవాన్ని పురస్కరించుకుని మండల మహిళా సమాఖ్యలకు ప్రభుత్వం కేటాయించిన ఆర్టీసీ అద్దె బస్సులను వారికి అందజేశారు.

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి జెండా ఊపి బస్సులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం విరివిగా రుణాలు అందించడమే కాకుండా సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులు, స్కూల్ యూనిఫాంల స్టిచింగ్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ వంటి ద్వారా మహిళల ఆర్థిక ప్రగతికి తోడ్పాటును అందిస్తోందని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్లను, రేషన్ కార్డులను కూడా మహిళల పేరిట మంజూరు చేస్తోందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల స్వల్ప కాలంలోనే కేవలం నిజామాబాద్ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు.రూ. 1100 కోట్ల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. కేవలం మహిళలు అనే కాకుండా అన్ని వర్గాల వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు ప్రతిపక్షాలకు ఎంతమాత్రం లేదన్నారు. ప్రజలు కూడా వాస్తవాలను గమనించాలని, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తమ పిల్లల చక్కటి భవిష్యత్తు కోసం అన్ని వసతులు, నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ బడులలో చేర్పించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను వినియోగించుకోవాలని, తద్వారా అనవసర ఆర్థిక దుబారాను నివారించుకోవాలని హితవు పలికారు. అదేవిధంగా ప్రజలకు ఆరోగ్యాల పరిరక్షణకు దోహదపడే ఆహార ఉత్పత్తులను తయారు చేయాలని సూచించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, మహిళల గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేసేలా ప్రభుత్వం విస్తృత స్థాయిలో కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. ఇందులో భాగంగానే జిల్లాకు 18 అద్దె బస్సులను కేటాయించిందని తెలిపారు. అద్దె బస్సుల నిర్వహణను పక్కాగా పర్యవేక్షణ జరపాలని సమాఖ్య ప్రతినిధులకు సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు నిజామాబాద్ జిల్లాలోనే అత్యధికంగా వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సరికొత్త ఆలోచనలతో ప్రణాళికాబద్దంగా కృషి చేస్తే వ్యాపార పరంగా అద్భుత విజయాలు సాధించవచ్చని అన్నారు. నిజామాబాద్ నగరంలో కలెక్టరేట్ కు ఆనుకుని అన్ని హంగులతో నూతనంగా నిర్మించిన ఇందిరా మహిళా శక్తి భవనం త్వరలోనే అందుబాటులోకి రానుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, డాక్టర్ కవితా రెడ్డి, అదనపు కలెక్టర్ భుజంగరావు, డీఆర్డీఏ సాయన్న, ఆర్టీసీ ఆర్ఎం జ్యోత్స్న, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు హేమలత, మండల మహిళా సమాఖ్యల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆధైర్యపడవద్దు

### జూన్ 5 వరకు ఒక్క గింజ మిగలకుండా కొనుగోలు చేయిస్తా

### ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి



కామారెడ్డి మే 25 (మెట్రో న్యూస్)కామారెడ్డి నియోజకవర్గంలోని రైతులు ఎవరు ఆందోళన చెందవద్దనిజూన్ 5 లోపు ఒక్క గింజ కూడా మిగలకుండా ధాన్యం కొనుగోలు పూర్తిచేయించే బాధ్యత నాది. రైతులెవరూ ఆందోళన చెందవద్దు అని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు.

రైస్ మిల్లుల యజమానులతో, సంబంధిత అధికారులతో ఇప్పటికే మాట్లాడటం జరిగింది. వారికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎట్టి పరిస్థితుల్లోనూ జూన్ 5 లోపు పూర్తి కొనుగోలు ప్రక్రియ ముగించాలని వారు హామీ ఇచ్చారు. నేను మీకు మాటిస్తున్నా అని ఎమ్మెల్యే అన్నారు.

నేను మాటిస్తే తప్పనని మీ అందరికీ తెలుసు.

కాబట్టి రైతు సోదరులెవరూ అధైర్యపడవద్దు, ధర్నాలు చేయవద్దు. ఏ సమస్య వచ్చినా వెంటనే క్యాంపు ఆఫీస్ నంబర్ 9000133131 కు ఫోన్ చేయండి. అరగంటలో సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానన్నారు.రైతుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ మీతోనే ఉంటాను.

## మలబార్ గోల్డ్ డైమండ్స్‌లో ఆనిక డివైన్ డైమండ్స్ ప్రదర్శన



**మెట్రో న్యూస్, కూకట్‌పల్లి :** ప్రముఖ జ్యువెలరీ రిటైలర్లలో ఒకటైన మలబార్ గోల్డ్ డైమండ్స్ కూకట్‌పల్లి కేపీహెచ్‌బీలోని స్వెండర్ గోల్డ్ కలెక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వేదికగా డివైన్ నేచురల్ డైమండ్స్ జ్యువెలరీ కలెక్షన్ ఆనికను ప్రదర్శిస్తోంది. ఈ కలెక్షన్ జూన్ 16 వరకు అందుబాటులో ఉంటుంది. భక్తి, శ్రేయస్సు భావనలతో కూడిన ఆనిక, ఆధునిక మహిళల కోసం సాంప్రదాయ వారసత్వ ప్రభావాలను సరికొత్తగా ఆవిష్కరిస్తుంది. ఈ కలెక్షన్ ఆలయ వాస్తుశిల్పం, పవిత్ర జ్యామితి, సాంప్రదాయ డిజైన్ల నుండి ప్రేరణ పొందింది. ఇవి సాంస్కృతిక వైభవాన్ని, ఆధునిక శైలిని సమతుల్యం చేస్తూ అద్భుతంగా రూపొందించబడ్డాయి. ఈ కలెక్షన్‌లో సహజ సిద్ధమైన వజ్రాల నెక్లెస్‌లు, చెవిపోగులు, గాజులు, పెండెంట్లు, పెళ్లిళ్లు, పండగలు, వేడుకల కోసం ప్రత్యేకంగా డిజైన్ చేసిన జ్యువెలరీ కలెక్షన్స్ ఉన్నాయి. సహజ వజ్రాలతో తయారైన ఈ కలెక్షన్, మలబార్ గోల్డ్ డైమండ్స్ యొక్క అద్భుతమైన హస్తకళ, ప్రామాణికత, డిజైన్ నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తుందని మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహమ్మద్ తెలిపారు. వినియోగదారుల ఆకాంక్షలకు అనుగుణంగా సాంప్రదాయ వారసత్వాన్ని కాపాడటంలో నిరంతర నిబద్ధతను ఆనిక ప్రతిబింబిస్తుందని చెప్పారు.

## బీఆర్ఎస్ పార్టీలో యువత భారీ చేరిక

**- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సమక్షంలో**

**గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం**



**మెట్రో న్యూస్:బి.ఎన్.రెడ్డి నగర్:** బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్‌కు చెందిన పలువురు యువకులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన యువకులకు గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన యువకులు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, పార్టీ అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు అనిల్ చౌదరి, ఉద్యమకారులు మాధవరం నరసింహారావు, గడ్డం మల్లేష్ గౌడ్, నక్క వెంకటస్వామి, అర్జున్ గౌడ్, మనోజ్ గౌరిశెట్టి, కొంగర మహేష్, కొంగర నరేష్ పాల్గొన్నారు. అలాగే పార్టీలో చేరిన యువకుల్లో సురేష్ రెడ్డి, కిరణ్ నేతతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు గైర్హాజరు

**- గైర్హాజరైన అధికారులకు కలెక్టర్ దీపక్ తివారి షోకాజ్ నోటీసులు జారీ**

**- లిఖితపూర్వకంగా వివరణ కోరిన కలెక్టర్**

**వికారాబాద్,మెట్రో న్యూస్ :** విధులకు అనధికారికంగా గైర్హాజరు కావడం, విధులకు హాజరు కాకపోవడంపై డిసిహెచ్ఎస్ సూపరింటెండెంట్ డాక్టర్ డి.ఆనంద్, ఎంసిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వినయ్, 108 కోఆర్డినేటర్ బి.రఘురాం లకు జిల్లా కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ వివరణ కోరడం జరిగింది. ముందస్తు అనుమతి పొందకుండా ఎటువంటి సమాచారాన్ని ఇవ్వకుండా విధులకు గైర్హాజరైనట్లు అందువల్ల విధులకు అనధికారికంగా గైర్హాజరు కావడానికి గల కారణాలను తెలుపుతూ లిఖితపూర్వక వివరణను సమర్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. లిఖిత పూర్వకంగా వివరణ ఇవ్వనట్లయితే సస్పెన్షన్‌తో సహా క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. వివరణలో జాప్యం చేసినట్లయితే తదుపరి నోటీసు లేకుండా, అమలులో ఉన్న నియమ, నిబంధనల ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందనిఅంతేకాక, అదే విషయం మళ్ళీ పునరావృతమైతే పని చేయ డానికి ఆసక్తి లేదని భావించి, ఆ విషయాన్ని ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షోకాజ్ నోటీసు ద్వారా తెలిపారు.



## మహిళా వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**

**మెట్రో న్యూస్ ప్రతినిధి శేరిలింగంపల్లి/రంగారెడ్డి :** ఈ నెల 25 నుండి 30 వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా మహిళా సంక్షేమం, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, పోషకాహారం, బాల్య వివాహాల నిర్మూలన, మహిళల భద్రత, ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై ఈ నెల 25వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలు నిర్వహణపై జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, జిల్లా అధికారులు, థీమ్ నోడల్ అధికారులు, తహసిల్దార్‌లు,ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. మహిళా సంఘాల ఆర్థిక సాధికారత, అంగన్‌వాడీ సేవల బలోపేతం, మహిళల భద్రత, బాలికల అభివృద్ధి, వృద్ధ మహిళల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. 25 మే 2026గ్రామ, మండల స్థాయిలో మహిళా సంఘాల కోసం నిర్మించనున్న భవనాలకు భూమిపూజలు, శంకుస్థాపనలు నిర్వహించనున్నారు. అదే రోజు పోషకాహార మిషన్ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల ప్రారంభోత్సవాలు, కొత్త భవనాలకు శంకుస్థాపనలు



చేపట్టాలని సూచించారు. "అమ్మ మాట అంగన్‌వాడీ బాట" కార్యక్రమంలో భాగంగా పిల్లల నమోదు, యూనిఫామ్‌ల పంపిణీ, విద్యారంభ ధృవపత్రాల జారీ, అంగన్‌వాడీ కేంద్రాల పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల సిబ్బంది అన్ని కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి, పిడి డిఆర్డిఏ శ్రీలత, పిడి మెప్మా వెంకట నారాయణ, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీఓలు, సిడిపిఓలు, థీమ్ నోడల్ అధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో దరఖాస్తుల వెల్లువ

## పాల్గొన్న ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (మెట్రో న్యూస్ ):** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను డిఆర్ఓ చంద్రావతి తో కలిసి అదనపు కలెక్టరు (184) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే



దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చికిత్స తీసుకుంటున్నప్పటికీ పునరావృత స్ట్రోక్స్

**- అత్యంత క్లిష్టమైన బాసిలర్ ఆర్టరీ స్టెంటింగ్‌తో రోగికి ప్రాణం పోసిన హైటెక్ సిటీ మెడికవర్ హాస్పిటల్ వైద్యులు**

**మెట్రో న్యూస్ ప్రతినిధి, శేరిలింగంపల్లి:** మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు అత్యంత క్లిష్టమైన న్యూరోవాస్కులర్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించి, పునరావృత స్ట్రోక్స్‌తో బాధపడుతున్న కర్నూలుకు చెందిన 54 ఏళ్ల ఉసేన్ భాషకు కొత్త జీవితం ప్రసాదించారు. మెదడులో అత్యంత కీలకమైన రక్తనాళాల్లో ఒకటైన బాసిలర్ ఆర్టరీ దాదాపు పూర్తిగా మూసుకుపోవడంతో రోగి ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు. రోగి మాట్లాడలేకపోవడం, మింగలేకపోవడం, తీవ్రమైన తల తిరగడం, నడిచేటప్పుడు సమతుల్యత కోల్పోవడం, సహాయం లేకుండా నడవలేకపోవడం వంటి తీవ్రమైన న్యూరోలాజికల్ సమస్యలతో ఆసుపత్రికి వచ్చాడు. గత కొన్ని నెలలుగా నిరంతర మందుల చికిత్స పొందుతున్నప్పటికీ పలుమార్లు స్ట్రోక్‌కు గురయ్యాడు. రోగికి హైబీపీ, టైప్-2 డయాబెటిస్, గుండె సంబంధిత వ్యాధులు ఉండగా, గతంలో సర్జరీ మరియు యాంజి యోప్లాస్టీ కూడా చేయించుకున్నారు. మెడికవర్



హాస్పిటల్స్‌లో నిర్వహించిన అత్యాధునిక న్యూరోవాస్కులర్ స్కానింగ్ మరియు డయాగ్నస్టిక్ సెరెబ్రల్ యాంజియోగ్రఫీ () పరీక్షల్లో రోగి బాసిలర్ ఆర్టరీలో దాదాపు 99 శాతం బ్లాకేజ్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. పునరావృత స్ట్రోక్స్ కొనసాగుతున్న నేపథ్యంలో, మెడికవర్ న్యూరో సైన్సెస్ మల్టీడిసిప్లినరీ బృందం అత్యంత క్లిష్టమైన బాసిలర్ ఆర్టరీ స్టెంటింగ్ ప్రక్రియను చేపట్టింది. మార్చి 17, 2026న నిర్వహించిన ఈ సూపర్ స్పెషాలిటీ ఎండోవాస్కులర్ ప్రక్రియ ద్వారా బ్లాక్ అయిన రక్తనాళాన్ని విజయవంతంగా తెరిచి, మెదడుకు సాధా రణ రక్తప్ర సరణను పునరుద్ధరించారు. ఈ క్లిష్టమైన ప్రక్రియకు కన్సల్టెంట్ స్ట్రోక్ & ఇం టర్వెన్షనల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ అన్నపురెడ్డి జగదీష్ నాయకత్వం వహించగా, కన్సల్టెంట్ న్యూరో&ఇంటర్వెన్షనల్ రేడి యాలజిస్ట్ డాక్టర్ కామేపల్లి హరి కిషోర్‌తో పాటు ఇంటర్వెన్షనల్ రేడియా లజీ, న్యూరో క్రిటికల్ కేర్ మరియు రీహాబిలి టేషన్ బృందాలు సమన్వయంతో సేవలందించాయి. చికిత్స అనంతరం రోగి ఆరోగ్యంక్రమంగా మెరుగు పడగా, ఫిజియోథెరపీ మరి యు న్యూరో రీహాబిలి టేషన్ సహాయంతో తిరిగి కోలుకుని స్థిరమైన ఆరోగ్య పరిస్థితిలో డిశ్చార్జ్ అయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్న పురెడ్డి జగదీష్ మాట్లాడుతూ, "బాసిలర్ ఆర్టరీ స్టెనోసిస్ అనేది అత్యంత ప్రమాదకరమైన స్ట్రోక్ వ్యాధుల్లో ఒకటి.

ఇది శ్వాస, చైతన్యం, మింగడం, మాట్లాడటం, శరీర సమతుల్యత వంటి కీలక మెదడు కార్యకలాపాలను నియం త్రించే బ్రెయి న్‌స్టెమ్‌పై ప్రభావం చూపుతుంది. మందులతో కూడా స్ట్రోక్స్ ఆగకపోతే, సమయానికి చేసే న్యూరో ఇంటర్వెన్షన్ రోగి ప్రాణాలను కాపాడగలదు" అని తెలిపారు. ఈ విజయవంతమైన చికిత్సతో మెడికవర్ హాస్పి టల్స్ అధునాతన స్ట్రోక్ కేర్, ఇంటర్వెన్షనల్ న్యూరాలజీ, న్యూరోవాస్కులర్ చికిత్సలు, అత్యవసర స్ట్రోక్ స్పందన సేవలు మరియు సమగ్ర న్యూరో రీహాబిలిటేషన్‌లో తమ నైపుణ్యాన్ని మరోసారి నిరూపించుకుంది.

# ఆన్‌లైన్ ఫిర్యాదులకు కేవలం మెసేజ్‌లేనా..?

**- పరిష్కారం లేకుండానే "సమస్య పరిష్కారమైంది" అంటూ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి సందేశం**

**మెట్రో న్యూస్, చైతన్యపురి:** రోడ్డుపై మురుగునీరు పొంగిపొర్లుతున్నా చర్యలు లేవు టోకెన్ నెం: 8196 ఫిర్యాదుదారుడి ఆవేదనచైతన్యపురి డివిజన్ న్యూ మారుతి నగర్ రోడ్ నెంబర్ 12 ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలపై సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు . రోడ్డుపై మురుగునీరు పొంగిపొర్లుతూ ప్రజలు కంపుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, బాధితులు ఆన్‌లైన్ ద్వారా హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి కు ఫిర్యాదు నమోదు చేశారు. 22-05-26 తేదీన మురుగునీరు రోడ్డుపైకి వస్తోందని టోకెన్ నంబర్ 8196తో ఫిర్యాదు నమోదు చేయగా, సమస్య ఇప్పటికీ యథాతథంగానే ఉన్నప్పటికీ "సమస్య పరిష్కరించబడింది" అంటూ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి నుండి సందేశం రావడం ఆశ్చర్యానికి గురి చేసింది. ఫిర్యాదు సందేశంలో "మీ ఫిర్యాదు/అభ్యర్థన పరిష్కరించబడింది. ఏవైనా సమస్యలు ఉంటే 155313 కు కాల్ చేయండి" అని పేర్కొనగా, వాస్తవ పరిస్థితి మాత్రం పూర్తిగా భిన్నంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు రోడ్డుపై పొంగి పొర్లడంతో కాలనీవా సులు కంపు దుర్వాసనతో పాటు దోమల సమ స్యను ఎదుర్కొంటున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని కలనివాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కేవలం ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు ముగిసి నట్లుగా చూపిం చకుండా, స్థలానికి వచ్చి సమస్యను శాశ్వతంగా పరిష్క రించాలని స్థాని కులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల సమస్యలపై సంబం ధిత అధికారులు తక్షణమే స్పందించి డ్రైనేజ్ మురుగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు లేనియెడల తప్పుడు సందేశం పంపిన అధికారులపై కేసు నమోదు చేస్తామని కాలనీవాసులు తెలిపారు.



## ఐరన్ మ్యాన్ పల్సునూరి తులసిరెడ్డికి ఘన సన్మానం

**- శాలువాతో సత్కరించి అభినందించిన మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి**





**కుత్బుల్లాపూర్, మే 25, మెట్రో న్యూస్ ప్రతినిధి :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ గ్రామానికి చెందిన ఐరన్ మ్యాన్ పల్సునూరి తులసిరెడ్డి ప్రపంచంలోనే ఎత్తయిన మౌంట్ ఎవరెస్టు శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించి స్వగ్రామానికి చేరుకోవడంతో గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, నాయకులు, కుటుంబ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పల్సునూరి తులసిరెడ్డిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తులసిరెడ్డి గ్రామానికి,ఈ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. యువతకు ఆయన స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. మిద్దెల యాదిరెడ్డి, పల్సునూరి పద్మారెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి (చింటు) , పల్సునూరి విష్ణువర్ధన్ రెడ్డి , పల్సునూరి బల్వంత్ రెడ్డి , గుర్రాల శ్రీకాంత్ రెడ్డి , కుటుంబ సభ్యులు, నాయకులు మరియు స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ





**మెట్రో న్యూస్ కడ్తాల్ :** మండల పరిధిలోని గ్రామపంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగాలో మంగళవారం మహిళా వారోత్సవాలు సందర్భంగా అన్ని గ్రామ పంచాయతీలో గౌరవ సర్పంచులచే గ్రామ సంఘం భవనాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏంపిడిఓ సుజాత,మరియు ఎంపిఓ లాలయ్య, ఏపీఎం రాములు, గ్రామ సంఘం అధ్యక్షురాలు సెక్రటరీలు , హైమా వతి సిసి ధనలక్ష్మి సిసి రజిని సిసి నరసింహ సిసి అందరు వార్డు సభ్య గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం పాల్గొన్నారు.

## నేడు గవర్నర్‌తో కవిత భేటీ


**హైదరాబాద్ (మెట్రో న్యూస్ ):** తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా గ టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత, డీ ఎస్ పీ అధ్యక్షులు విశారదన్ మహారాజ్‌లు నేడు భేటీ కానున్నారు లోక్ భవన్, లో ఉదయం 11 గంటలకు వారు ఇరువురు భేటీ కానున్నారు.

## వికలాంగులు, వృద్ధులకు ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలి : కృష్ణ



**మెట్రో న్యూస్, కూకట్‌పల్లి :** వికలాంగులు, వింతంతువులు, వృద్ధులకు ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి.కృష్ణ సోమవారం ప్రజావాణిలో సీఎంసీ మూసాపేట్ సర్కిల్ ఉప కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మూసాపేట్ సర్కిల్ పరిధిలో నివసిస్తున్న వికలాంగులు, వింతంతువులు, వృద్ధులకు ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. చాలా సంవత్సరాలుగా దరఖాస్తు చేసుకున్న వీరందరికీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని ఉప కమిషనర్ ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కెమెరచారి, డి.రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మొదలైన రోహిణి కార్తె



తెలుగు పంచాంగం ప్రకారం నేటి నుంచి రోహిణి కార్తె జాగ్రత్తలు తీసుకోవాల్సిన సమయం మొదలైంది. జూన్ 7 వరకు ఈ కార్తె ప్రభావం ఉంటుంది కాబట్టి ఎండలు అత్యంత తీవ్రంగా ఉంటాయి. గరిష్ఠ ఉష్ణోగ్రతల వల్ల వడగాలులు, ఉక్కపోత పెరిగే అవకాశం ఉంది. కాబట్టి ఎండ వేడి నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండటం ఎంతో అవసరం.




# 38 పారిశ్రామిక పార్కులకు శ్రీకారం

అమరావతి, మే 25: విజయవాడలోని 'వన్ ఫ్యామిలీ - వన్ ఆంత్రప్రెన్యూర్ ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ 2026' కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ సమ్మిట్‌ను నిర్వహిస్తున్న అంబేద్కర్ కళావేదికను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 38 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా సీఎం శంకుస్థాపన చేశారు. మెటా, అమెజాన్, జోహో తదితర ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఏపీలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

రాష్ట్ర వ్యాప్తంగా 1,500 మందికి పైగా ఎంఎస్ఎంఈ రంగానికి చెందిన పారిశ్రామికవేత్తలు, పీఎం విశ్వకర్మ లబ్ధిదారులు, విధానకర్తలు, ఆర్థిక సంస్థలు, సాంకేతిక నిపుణులు ఈ సమ్మిట్‌లో పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్లగ్-అండ్-ప్లే పారిశ్రామిక మౌలిక వసతులను కల్పించే లక్ష్యంతో ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటికే మొదటి, రెండో దశల్లో 100 పారిశ్రామిక పార్కులకు శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో కుప్పం, మంగళగిరి, పిఠాపురం నగరాల్లో గ్రామీణ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే 'రూట్యాగ్ స్మార్ట్ విలేజ్ సెంటర్ ఎక్స్‌టెన్షన్' కేంద్రాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. రూ.200 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని 45 పారిశ్రామిక క్లస్టర్లలో ఉమ్మడి సౌకర్యాల కేంద్రాల ఏర్పాటుకు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



## 'కాలుష్యరహిత గోదావరి పుష్కరాలు'

'గోదావరి నదిలోకి కలిసే కాలుష్యకారక వ్యర్థాలు, జలాలు, వాటి నిర్వహణపై పూర్తిస్థాయి ఆడిట్ చేపట్టి నివేదిక ఇవ్వండి. ఇప్పటివరకు తీసుకున్న చర్యలు ఏమిటి..? భవిష్యత్తులో చేయబోయే పనుల మీద స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేయండి' అని ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు రాష్ట్ర ఉన్నత అధికారులు, తూర్పు గోదావరి జిల్లా అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది నిర్వహించనున్న గోదావరి పుష్కరాలను 'కాలుష్యరహిత గోదావరి' థీమ్ తో సాకారం చేసి నిర్వహించడానికి కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం 6 గం.కు శ్రీ పవన్ కళ్యాణ్ గారు రాజమహేంద్రవరం పుష్కరాల ఘాట్ నుంచి కోటిలింగాలు ఘాట్ వరకు పడవలో ప్రయాణించి గోదావరి జలాల కాలుష్యకారక ప్రాంతాలని పరిశీలించారు. పుష్కరాల్లో చేయాల్సిన పనుల తీరు, త్వరలో చేపట్టబోయే పనుల ప్రణాళికను స్వయంగా పరిశీలించారు. గోదావరి గట్ల సుందరీకరణ పనులు ఎంతవరకు వచ్చాయనేది, పుష్కరాల నేపథ్యంలో గట్లను ఎలా తీర్చిదిద్దబోతున్నది అధికారులు వివరించారు. ఈ సందర్భంగా చింతలమ్మ ఘాట్ వద్ద నల్లా ఛానల్ ద్వారా రాజమహేంద్రవరం మురుగునీరు గోదావరిలోకి కలిసే ప్రాంతాన్ని శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్వయంగా పరిశీలించారు. నది తీరంలో జరుగుతున్న కాలుష్యం తీరును స్వయంగా చూశారు.

## తిరుపతి వెటర్నరీ వర్సిటీలో చిరుత




అమరావతి, మే 25: తిరుపతి శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయంలో చిరుత సంచారంపై ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ ఆరా తీశారు. ప్రస్తుతం చిరుత ఎక్కడ ఉంది? పట్టుకోవడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే అంశాలపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో రాజమండ్రి నుంచి పవన్ ఫోన్‌లో సమీక్షించారు. చిరుత ప్రస్తుతం గదిలో నక్కి ఉందని.. సిబ్బంది ఇప్పటికే ఆ ప్రదేశానికి చేరుకున్నట్టు అధికారులు తెలిపారు. నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా అప్రమత్తంగా వ్యవహరించాలని, చిరుతకు ఎలాంటి హాని కలగకుండా సురక్షితంగా పట్టుకుని తిరిగి అటవీ ప్రాంతంలో విడిచిపెట్టేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని పవన్ దిశానిర్దేశం చేశారు.

జూ సిబ్బంది సహకారం తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. రెస్క్యూ సందర్భంగా విద్యార్థులు, విశ్వవిద్యాలయం సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. చిరుత సంచారంపై ప్రజలు ఎలాంటి ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎంవో సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

# జర్నలిస్ట్ కాదు క్లే ఆర్టిస్ట్ కూడ

## జన పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ ఆయన తపన

హైదరాబాద్ (మెట్రో న్యూస్) పర్యావరణ పరిరక్షణకు పర్యావరణ హితంగా ఉండటమే కాకుండా, ప్రకృతితో మమేకమయ్యే సందేశాన్ని ఈ




నిరంతరం అన్ని వర్గాలు వ్యక్తులతో వృత్తి పరమైన పోరాటం చేస్తూనే రామకృష్ణ పర్యావరణ పరిరక్షణ కు చేస్తున్న కృషి అమోఘం. ఆయన కృషిని పలువురు ప్రముఖులు, కేంద్ర మంత్రులు,ఎంపీలు ప్రశంసలు అందజేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఆయన తపన పడుతున్నారంటు కొనియాడుతున్నారు. ప్రతి ఏడాది వినాయక చవితి పండగ సందర్భంగా అందమైన మట్టి గణపతులను తయారు చేసే కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారు పిల్లలను కూడా ఇందులో భాగస్వామ్యులను చేస్తున్నారు. విగ్రహాల తయారీని పిల్లలకు ఉచితంగా నేర్పిస్తున్నారు.

బొమ్మలు తయారు చేయడం ఆయన వృత్తి కాకపోయినా,ప్రవృత్తిగా ఎంచుకున్నారు.విశాఖ పట్నం కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ రామకృష్ణ కు చిన్నప్పటి నుంచి చిత్రలేఖనం, బొమ్మల తయారీ అంటే మక్కువ ఈ నేపథ్యంలో వినాయక విగ్రహాలు తయారీపై మక్కువ పెంచుకున్నారు. ఊహ వచ్చినప్పటి నుంచి మంచి మంచి బొమ్మలు వేయడం

వాటిని ఎలా తయారుచేయాలో కూడా అందరికి నేర్పిస్తున్నారు. మేకింగ్ గణేషా వీడియోలను తయారు చేసి వాటిని యూట్యూబ్ లో పెట్టి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. గత 21 ఏళ్ల నుంచి ఎంతో మంది పాఠశాల విద్యార్థులకు,పిల్లలకు విగ్రహాల తయారీలో ఉచిత శిక్షణ ఇచ్చారు. దీంతో చాలా మంది చిన్నారులు తమ స్వహస్తాలతో అందమైన మట్టి

ప్రజలు మరింతగా మద్దతు తెలుపుతున్న ఈ కాలంలో మట్టి వినాయక విగ్రహాల తయారీకి విశేష ఆదరణ లభిస్తోంది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల నీటి కాలుష్యం పెరుగుతుండటంతో, సహజసిద్ధమైన మట్టితో తయారయ్యే వినాయక విగ్రహాల వైపు భక్తులు మొగ్గు చూపుతున్నారు. సంప్రదాయ కళకు ఆధునిక ఆలోచనల జోడింపుతో కళాకారులు ఆకర్షణీయమైన మట్టి గణపతులను రూపొందిస్తున్నారు.


మట్టి వినాయక విగ్రహాలు సమాజానికి అందిస్తున్నాయి.ని జన పరిరక్షణ తో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం.నేను సైతం అంటూ ముందుంటున్నారు. మట్టి గణపతే మహా గణపతి అంటున్న జర్నలిస్ట్ కమ్ క్లే ఆర్టిస్టు రామకృష్ణ ప్రతి ఏడాది వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతుల తయారీకి సన్నద్ధం అవుతారు అందులో భాగంగా ఉచితంగా పిల్లలకు శిక్షణ ఇస్తారు.గత 21 ఏళ్ల నుంచి ఆయన పర్యావరణ పరిరక్షణ యజ్ఞం చేస్తున్నారు.నిజర్నలిస్ట్ గా



చేశారు అలాగే మట్టితో విగ్రహాలను తయారు చేయడం అలవాటుగా మార్చుకున్నారు. కేవలం గణేష్ విగ్రహాలను తయారు చేయడమే కాకుండా గణపతి విగ్రహాలను తయారు చేయడమే కాదు, వాటిని వినాయక చవితి పండగ రోజున పూజించుకోవడం పరిపాటిగా మారింది.

## పగటి కలలు కంటున్నా జగన్ అండ్ కో ధూళిపాళ్ల సెటైర్లు

గుంటూరు జిల్లా, మే 25 : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కులాల మధ్య చిచ్చుపెట్టడమే జగన్ అండ్ కో పని అని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో బడుగువర్గాలపై దాడులు చేశారని ఆరోపించారు. ఈరోజు (సోమవారం) గుంటూరు జిల్లాలో ధూళిపాళ్ల పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజావ్యతిరేక చర్యలతోనే వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారని దుయ్యబట్టారు. ప్రజల తీర్పు చూసిన తర్వాత కూడా వైసీపీ నేతల్లో మార్పు రాలేదని ఎమ్మెల్యే ధూళిపాళ్ల ఫైర్ అయ్యారు. వివాదాలు సృష్టించి యువతను పలు కేసుల్లో ఇరికిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ అండ్ కో మళ్లీ అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేశారని ఆరోపించారు. జడ్జిలు, వాళ్ల కుటుంబసభ్యులపైనా కూడా దుష్ప్రచారం చేశారని ఆగ్రహించారు. జగన్ అండ్ కో మాట వినలేదని అనేకమందిని హత్య చేశారని ఆరోపించారు. ప్రజలు అధికారం ఇవ్వలేదనే అక్కసుతోనే ఈ దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడికి వెళ్లినా డ్రామాలు ఆడటమే వైసీపీ నేతలు పనిగా పెట్టుకున్నారని సెటైర్లు గుప్పించారు. మొక్కజొన్న రైతన్నలకు న్యాయం చేయాలని అడిగితే తప్పు లేదని.. కానీ రైతుల పేరుతో దీక్ష పెట్టి తనపై, సంగం డెయిరీపై వైసీపీ నేతలు విమర్శలు చేశారని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ దుయ్యబట్టారు. గత 15 ఏళ్లుగా డెయిరీ అవసరాల కోసం మొక్కజొన్న కొంటున్నామని ప్రస్తావించారు. ప్రభుత్వాలపై ఆధారపడి తాము వ్యాపారం చేయటం లేదని స్పష్టం చేశారు. మొక్కజొన్న కొనాలంటే కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని



అన్నారు. మొక్కజొన్న త్వరగా కొనాలని సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారని చెప్పుకొచ్చారు. జగన్ రాజకీయ లబ్ధి కోసం అన్నదాతలపై మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు.




## ఆయిల్ కంపెనీల తీరుపై పెట్రోల్ బంక్ యజమానుల ఆగ్రహం

విజయవాడ, మే 25: ఆయిల్ కంపెనీల తీరుపై విజయవాడలోని పెట్రోల్ బంక్ యజమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాలుగు రోజులుగా పెట్రోల్, డీజిల్ సరఫరా చేయకపోవడంపై అభ్యంతరం తెలిపారు. బంక్ యజమానులు తెలిపిన వివరాల ప్రకారం.. ధరలు పెరుగుతాయన్న సమాచారం మేరకు ముందుగానే ఆర్డర్లు ఇచ్చినా.. ఆయిల్ కంపెనీలు సరఫరా చేయలేదని ఆరోపించారు. దీంతో ఇప్పుడు పెరిగిన ధరల ప్రకారమే కొనుగోలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయిల్ కంపెనీల వల్ల నష్టపోయామని బంక్ యజమానులు వాపోయారు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి, ఆయిల్ కంపెనీలపై తగిన చర్యలు తీసుకోవాలని పెట్రోల్ బంక్ యజమానులు విజ్ఞప్తి చేశారు.
దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు మరోసారి పెరిగాయి. ఇప్పటికే మూడు సార్లు ధరలను పెంచిన ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు వరుసగా నాలుగో సారి ధరలను పెంచేశాయి. పెరిగిన ధరల ప్రకారం హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.115.69కి , లీటర్ డీజిల్ ధర రూ.103.82కి చేరుకుంది. విజయవాడలోను లీటర్ పెట్రోల్ ధర రూ.117.75కి చేరగా.. లీటర్ డీజిల్ ధర రూ.105.43కు చేరుకుంది.

## జూన్ 1 నుంచి తిరుపతికి సరికొత్త వీక్లీ రైలు!

కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల రైల్వే ప్రయాణికులకు, తిరుమల శ్రీవారి భక్తులకు దక్షిణ మధ్య రైల్వే శాఖ తీపి కబురు అందించింది. ఈ జిల్లాల నుంచి నేరుగా తిరుపతికి వెళ్లేందుకు వీలుగా సరికొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును అందు బాటులోకి తీసుకు రావాలని నిర్ణయించింది. తిరుపతి - రక్సల్ - తిరుపతి (ట్రైన్ నంబర్లు 17433 /



17434) మధ్య నడవనున్న ఈ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును జూన్ 1 నుంచి ప్రారంభించ నున్నారు. ఈ మేరకు రైల్వే ఉన్నతాధికారులు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. తిరుపతి - రక్సల్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ నెం. 17433 ప్రతి సోమవారం ఉదయం 8.15 గంటలకు తిరుపతిలో బయలుదేరుతుంది. ఇది అదే రోజు అర్ధరాత్రి 12.25 గంటలకు పెద్దపల్లి జంక్షన్‌కు, రాత్రి 1.00 గంటకు మంచి ర్యాలకు, తెల్లవారుజామున

## వావిలాల లీలామహేశ్వరి ఇకలేరు

ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు వావిలాల గోపాల కృష్ణయ్య కుమార్తె వావిలాల లీలామహేశ్వరి కన్నుమూత వార్త అందరినీ కలిచివేసింది. ఎనభై ఏడేళ్ల వయస్సు గల ఆమె హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి తుదిశ్వాస విడిచారు.



సమాజ సేవలో నిరంతరం పాల్గొన్న ఆమె మరణం పట్ల పలువురు ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



# మండే ఎండల్లోనూ ఫ్రెష్‌గా ఉండాలంటే

మండే ఎండలకు చెమటలు పట్టడం, ఉక్కపోత, చర్మం జిడ్డుగా మారడం వంటివి సహజం. అలాగని వీటిని నిర్లక్ష్యం చేస్తే వివిధ రకాల చర్మ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇలా జరగకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

అవి రోజూ వద్దు : వేసవిలో ఉండే విపరీతమైన వేడి కారణంగా చెమట భరించలేక తరచూ ముఖం కడుక్కోవడం మామూలే. కానీ, ఎండకాలంలో వీలైనంత తక్కువగా ఫేస్ వాష్ చేసుకోవాలంటున్నారు సౌందర్య నిపుణులు. ఎందుకంటే, ఎక్కువ సార్లు ముఖం కడుక్కున్నప్పుడు చర్మం పై పొరల్లో ఉండే సహజ సిద్ధమైన నూనెలు తొలగిపోతాయని చెబుతున్నారు. ఈ క్రమంలో మనం వాడే క్లెన్సర్లలోని రసాయనాలు వల్ల చర్మం తేమను కోల్పోయి పొడిబారిపోతుందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి, ఈ కాలంలో క్లెన్సర్ల వినియోగం తగ్గించుకోవాలని సూచిస్తున్నారు. అందులోనూ సహజ సిద్ధమైన పదార్థాలతో తయారుచేసిన సబ్బులు, క్లెన్సర్లు వాడాలని సలహా ఇస్తున్నారు. అయితే, రోజులో రెండు



లేదా మూడు సార్లు ముఖం శుభ్రం చేసుకోవాలనుకుంటే సాధారణ నీటితో క్లీన్ చేసుకోవడం మేలంటున్నారు.

మాయిశ్చరైజర్ ఇలా : జిడ్డు చర్మతత్వం ఉన్న వారు మాయిశ్చరైజర్ రాసుకుంటే చర్మం మరింత జిడ్డుగా మారుతుందని దాన్ని వినియోగించడమే మానేస్తుంటారు. కానీ, ఇది కూడా చర్మం మరింత జిడ్డుగా మారేందుకు దోహదం చేస్తుందంటున్నారు నిపుణులు. అలాగే, ఒక చర్మతత్వం ఉన్న వారు మరో చర్మతత్వానికి సంబంధించిన మాయిశ్చరైజర్ రాసుకున్నా కూడా ఈ సమస్య తలెత్తుతుందని చెబుతున్నారు. అందుకే, చర్మతత్వాన్ని బట్టి సరైన మాయిశ్చరైజర్ ను ఎంచుకోవడమనేది చాలా ముఖ్యమంటున్నారు.

ఆ ప్రాంతాల్లో : బాగా ఉక్కపోతగా ఉన్నప్పుడు.. మెడ, చంకలు, మోకాళ్లు, మోచేతులు వంటి శరీర భాగాల్లో చెమట ఎక్కువగా పడుతుంటుంది. అయితే, ఆయా ప్రదేశాల్లో ఎక్కువ సేపు చెమట అలా నిలిచి ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కాటన్ దుస్తులు ధరిస్తే అవి చెమటను సులభంగా పీల్చుకుంటాయని చెబుతున్నారు.

# మీ జుట్టు ఒత్తుగా పెరగాలా?

అందంగా కనిపించాలంటే చర్మ సౌందర్యంతో పాటు కురుల సంరక్షణ కూడా చాలా ముఖ్యం. అందుకే, చాలామంది ఒత్తైన, పొడవాటి కురులు సొంతం చేసుకోవాలని విశ్వప్రయత్నాలు చేస్తుంటారు. ఇందుకోసం మార్కెట్లో దొరికే నూనెలు, షాంపూలు, కండిషనర్లు వాడుతుంటారు. వీటి వల్ల జుట్టు పొడిబారిపోవడం, రాలిపోవడం, చుండ్రు, దురద వంటి పలు రకాల సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. ఈ క్రమంలో కేశ సంపదను పెంచుకోవాలంటే ఎలాంటి నూనెలు వాడాలో ఇప్పుడు తెలుసుకుందాం!



రోజ్ మేరీ ఆయిల్ : ఇది జుట్టు పెరుగుదలకు ఒక అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుందంటున్నారు నిపుణులు. ఇది స్కాల్ప్‌కు రక్తప్రసరణను మెరుగుపరచడంతోపాటు జుట్టు కుదుళ్లను బలోపేతం చేయడం వల్ల జుట్టు రాలడాన్ని గణనీయంగా తగ్గిస్తుందని చెబుతున్నారు. అలాగే, రోజ్‌మేరీ ఆయిల్‌లోని యాంటీ ఫంగల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు చుండ్రు, తల దురదను తగ్గిస్తాయని పేర్కొంటున్నారు. రోజ్‌మెరీ–ఆముదం జుట్టు మందాన్ని, ఒత్తుదనాన్ని, పొడవును పెంచడమే కాకుండా, జుట్టు రాలడాన్ని కూడా తగ్గిస్తాయని పేర్కొంది.

ఆముదం : ఇందులో రిబోలిక్ యాసిడ్, విటమిన్ ఇ పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి తల చర్మానికి మంచి పోషణను అందించి, బలహీనమైన జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తాయంటున్నారు. దీని జిగట స్వభావం జుట్టు చిట్లిపోకుండా రక్షిస్తుందని పేర్కొంటున్నారు. ఇందులోని యాంటీ మైక్రోబియల్ లక్షణాలు జుట్టు ఎదుగుదలకు సహాయపడతాయని వివరిస్తున్నారు.

కొబ్బరినూనె : కొబ్బరి నూనె జుట్టు సంరక్షణకు శతాబ్దాలుగా వాడుతున్న అత్యుత్తమ సహజ ఔషధం. ఇది జుట్టు లోపలి పొరల్లోకి సులభంగా చొచ్చుకుపోయి, తేమను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల జుట్టు కుదుళ్లు బలంగా మారి, వెంట్రుకలు ఒత్తుగా పెరుగుతాయంటున్నారు నిపుణులు. కొబ్బరి నూనె వెంట్రుకలపై ఒక రక్షణ పొరను ఏర్పరిచి, క్యూటికల్ (వెంట్రుక పైపొర)ను మూసివేయడం ద్వారా తేమను నిలిపి ఉంచుతుందని పేర్కొంది.



ఉసిరి నూనె : చాలామంది జుట్టు ఒత్తుగా, బలంగా పెరగడానికి ఉసిరి నూనెను ఉపయోగిస్తున్నారు. ఇందులో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అనేవి ఆక్సిడేటివ్ (స్ట్రెస్‌ను అడ్డుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇదే జుట్టు పలచబడటానికి ప్రధాన కారణమంటున్నారు. ఇది స్కాల్ప్‌కు రక్త ప్రసరణను పెంచి, కుదుళ్లను బలోపేతం చేస్తాయని వివరిస్తున్నారు. తద్వారా జుట్టు ఆరోగ్యంగా, ఒత్తుగా పెరుగుతుందని తెలియజేస్తున్నారు.

దీనిని క్రమం తప్పకుండా వాడటం వల్ల జుట్టు అకాలంగా తెల్లబడటం తగ్గుతుందని వివరిస్తున్నారు.

మెట్రో




# ఎండుద్రాక్షను పాలలో నానబెట్టి తింటే ఆరోగ్యానికి కలిగే లాభాలు ...

ఎండుద్రాక్ష ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే డ్రై ఫ్రూట్స్‌లో ఒకటి. సాధారణంగా వీటిని పాయసం, హల్వా వంటి తీపి వంటల్లో ఉపయోగిస్తారు. అయితే, ఈ మధ్యకాలంలో చాలామంది ఎండుద్రాక్షను రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయాన్నే తినడం అలవాటుగా చేసుకుంటున్నారు.అయితే, ఎండుద్రాక్షను నీటిలో కాకుండా పాలలో నానబెట్టి తింటే మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. పాలు, ఎండుద్రాక్ష కలయిక వల్ల శరీరానికి కాల్షియం, ప్రొటీన్, ఐరన్, ఫైబర్ వంటి పోషకాలు అందుతాయి. ఇవి శరీర బలాన్ని పెంచడంతో పాటు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయని చెబుతున్నారు.

రక్తహీనత తగ్గించడంలో సహాయం ఎండుద్రాక్షలో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. పాలలో నానబెట్టిన ఎండుద్రాక్షను ఉదయాన్నే తింటే రక్తహీనత సమస్య తగ్గడానికి సహాయపడుతుంది. ఇందులో ఉన్న పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో కూడా ఉపయోగపడుతుంది.జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఎండుద్రాక్షలో ఉండే ఫైబర్ మలబద్ధకం సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది. పాలలో నానబెట్టడం వల్ల అవి మెత్తబడతాయి కాబట్టి జీర్ణం సులభంగా అవుతుంది.గుండె ఆరోగ్యానికి మేలు ఎండుద్రాక్షలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.చర్మం కాంతివంతంగా మారుతుంది. ఎండుద్రాక్షలోని పోషకాలు చర్మ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. పొడి చర్మం, మొటిమలు వంటి సమస్యలు తగ్గి ముఖం కాంతివంతంగా కనిపించడానికి సహాయపడతాయి. బరువు తగ్గడంలో సహాయం.



# బాడీలో వేడి తగ్గేందుకు తినాల్సిన ఫుడ్స్







వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు శరీర అంతర్గత వ్యవస్థలను ప్రభావితం చేస్తాయి. శరీరం తన అంతర్గత ఉష్ణోగ్రతను నియంత్రించుకోవడానికి వేగంగా చెమటను ఉత్పత్తి చేస్తుంది. ఈ చెమట ఆవిరైనప్పుడు శీతలీకరణ ప్రక్రియ ద్వారా శరీర ఉష్ణోగ్రత సమర్థవంతంగా తగ్గుతుంది. అయితే, ఈ ప్రక్రియ జరగడం వల్ల శరీరంలోని నీరు, ఖనిజాలు, ఎలక్ట్రోలైట్ల సమతుల్యతకు భంగం కలుగుతుంది. రక్త సరఫరాను పెంచడానికి హృదయ స్పందన వేగవంతమవుతుంది. అందువల్ల, శరీరానికి అవసరమైన, పోషకాలు అధికంగా ఉండే ఆహారాలు కావాలి. అందుకే శరీరాన్ని లోపలి నుంచి చల్లబర్చుకోవడానికి కొన్ని ఆహారాలు తీసుకోవాలి.వేసవి కాలం రోజు రోజుకి పెరిగే ఉష్ణోగ్రతలు ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. తీవ్రమైన సూర్యరశ్మి, అధిక చెమట.. శరీరంలో నీరు, ఎలక్ట్రోలైట్ల సమతుల్యత దెబ్బతినడానికి కారణమవుతాయి. ఈ కాలంలో ఆహారంపై శ్రద్ధ వహించకపోతే, డీహైడ్రేషన్, వడదెబ్బ, ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు అత్యంత ఇబ్బందికరంగా మారవచ్చు. అంతేకాకుండా బాడీలో వేడి ఎక్కువైపోతుంది.

అందుకే ఒంట్లో వేడి తగ్గించి చలవ అందించే కొన్ని రకాల ఫుడ్స్ తినడం మంచిది. వేసవి కాలంలో మన శరీరాన్ని చల్లగా, ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మండే ఎండాకాలంలో శరీరాన్ని చల్లబరిచే ఆహారాలేంటో శ్రీమతి వాణి కృష్ణ, (లీడ్ క్లినికల్ న్యూట్రిషనిస్ట్, స్పర్ష్ హాస్పిటల్, సర్జాపూర్ రోడ్, బెంగళూరు) వివరించారు. ఆ పూర్తి వివరాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

న్యూట్రిషనిస్ట్ ఏం చెప్పారు?

ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే వేసవి కాలంలో మన శరీరం నుంచి చెమట రూపంలో నీరు, శరీరానికి అవసరమైన ముఖ్యమైన లవణాలు చాలా వేగంగా బయటకు పోతుంటాయి. దీనివల్ల నీరసం, డీహైడ్రేషన్ (శరీరంలో నీటి శాతం తగ్గిపోవడం) వంటి సమస్యలు వస్తాయి. అందుకే ఈ కాలంలో సహజంగా శరీరాన్ని చల్లబరిచే ఆహారాలను మన రోజువారీ డైట్‌లో చేర్చుకోవడం చాలా అవసరం.

హైడ్రేటింగ్ పండ్లు, కూరగాయలు

కొన్ని ఆహార పదార్థాల్లో నీటి శాతం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇవి శరీర ఉష్ణోగ్రతను నియంత్రణలో ఉంచి, డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడుతాయి.

పుచ్చకాయ : ఇందులో దాదాపు 92 నీరు ఉంటుంది. ఇది శరీరానికి తక్షణ శక్తిని ఇవ్వడమే కాకుండా చర్మాన్ని కూడా ఆరోగ్యంగా ఉంచుతుంది.

కీరదోసకాయ : శరీరంలోని వేడిని తగ్గించడానికి ఇది అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో పీచు శాతం కూడా ఎక్కువే.

కర్బూజా విటమిన్లు, పొటాషియం పుష్కలంగా ఉండే ఈ పండు వేసవి అలసటను దూరం చేస్తుంది.

సొరకాయ : ఇది సులభంగా జీర్ణమవడమే కాకుండా శరీరాన్ని కూల్ చేయడంలో సాయపడుతుంది.

పుదీనా : దీనికి సహజంగానే చల్లబరిచే గుణం ఉంది. దీనిని చట్నీలు, జ్యూస్‌లు లేదా మజ్జిగలో వేసుకుని తీసుకోవచ్చు.

ఆకుకూరలు :ఆకుకూరల్లో నీటి శాతంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచే పోషకాలు ఉంటాయి.

నిమ్మ, నారింజ వంటి సిట్రస్ పండ్లు : వీటిలో ఉండే విటమిన్–సి ఎండ దెబ్బ తగలకుండా కాపాడుతుంది.

సాంప్రదాయం భారతీయ పానీయాలు

మన పూర్వీకుల కాలం నుంచి వస్తున్న కొన్ని పానీయాలు వేసవిలో అమృతం లాంటివి.కొబ్బరి నీళ్లు : ప్రకృతి ఇచ్చిన బెస్ట్ ఎనర్జీ డ్రింక్. ఇందులో ఎలక్ట్రోలైట్స్ (పొటాషియం, మెగ్నీషియం) సమృద్ధిగా ఉండటం వల్ల చెమట రూపంలో కోల్పోయిన లవణాల్ని ఇది వెంటనే తిరిగి భర్తీ చేస్తుంది.

పెరుగు, మజ్జిగ పెరుగులో ఉండే గుడ్ బ్యాక్టీరియా జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. మజ్జిగలో కాస్త జీలకర్ర పొడి, ఉప్పు వేసుకుని తాగితే శరీరం క్షణాల్లో చల్లబడుతుంది.

## ఆ ముగ్గురు హీరోల హిట్స్ వెనుక త్రిష..





అగ్ర కథానాయిక త్రిష పేరు మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తమిళ చిత్ర పరిశ్రమకు చెందిన ముగ్గురు అగ్ర హీరోల కెరీర్లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో ఆమె భాగం కావడం ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో హాట్ టాపిక్గా మారింది. తాజాగా ఓ అభిమాని సోషల్ మీడియాలో షేర్ చేసిన ఆసక్తికరమైన పోస్ట్ను త్రిష తన ఇన్స్టాగ్రామ్ స్టోరీస్లో పంచుకున్నారు. విజయ్, అజిత్, సూర్యల కెరీర్లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో త్రిష నటించారని ఓ అభిమాని పోస్ట్ పెట్టారు. వారి బ్లాక్బస్టర్ వెనక.. త్రిష మ్యాజిక్ ఉందని పేర్కొన్నారు. ఈ పోస్ట్ను ఆమె షేర్ చేసి హార్ట్ ఎమోజీతో థాంక్యూ చెప్పారు.

విజయ్ లియో: కోలీవుడ్ అగ్ర కథానాయకుడు విజయ్ నటించిన లియో ఆయన కెరీర్లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా రికార్డు నెలకొల్పింది. 2023లో విడుదలైన ఈ సినిమా రూ.600 కోట్లకు పైగా వసూలుచేసినట్లు టీమ్ తెలిపింది. ఇందులో త్రిష హీరోయిన్.

అజిత్ కుమార్ - గుడ్ బ్యాడ్ అగ్లీ: అజిత్ కుమార్ కెరీర్ బెస్ట్ హిట్గా నిలిచి, ప్రపంచవ్యాప్తంగా రూ.248 కోట్లకు పైగా వసూలు చేసింది గుడ్ బ్యాడ్ అగ్లీ. ఈ యాక్షన్ ఎంటర్టైనర్లోనూ త్రిష కీలక పాత్ర పోషించారు. 2025లో ఈ సినిమా విడుదలైన సంగతి తెలిసిందే.

# పెద్ది ప్రమోషన్స్



పెద్ది సినిమా ప్రమోషన్లలో పర్పుల్ కలర్ లెహంగాలో జాన్వీ కపూర్ అందరి దృష్టిని ఆకర్షించారు. శనివారం భోపాల్ వేదికగా జరిగిన ఈ లైవ్ కాన్సర్ట్లో రామ్ చరణ్ తో కలిసి ఆమె స్టెప్పు ఆమెకు రాజసం ఉట్టిపడేలా చేసింది. పెద్ది సినిమా ప్రమోషన్లకు వస్తున్న స్పందన ఈ కాన్సర్ట్ ద్వారా స్పష్టమైంది. జాన్వీ ఎంపిక చేసుకున్న

ఈ సమయంలో ఆమె ధరించిన రాయల్ పర్పుల్ లెహంగా చాలా ప్రత్యేకంగా ఉంది. ఈ వేడుకలో జాన్వీ స్టైల్ మరియు ఆమె ట్రెడిషనల్ లుక్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. జాన్వీ కపూర్ స్టైలిష్ ట్రెడిషనల్ లుక్ జాన్వీ ధరించిన లెహంగాపై ఉన్న గోల్డ్ కలర్ జెరీ వర్క్ దుస్తులు మరియు ఆమె అభినయం సినిమాపై అంచనాలను పెంచాయి. ఈ ఈవెంట్ ఫ్యాషన్ మరియు వినోదం కలగలిసి చాలా గ్రాండ్గా సాగింది.

## ఇరుముడి కోసం విభిన్న గెటప్లో రవితేజ?



కథానాయకుడు రవితేజ.. దర్శకుడు శివ నిర్వాణ కలయికలో రూపొందుతున్న చిత్రం ఇరుముడి. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ప్రియా భవానీ శంకర్ కథానాయిక. తండ్రీ కూతుళ్ల అనుబంధాలతో ముడిపడిన ఈ యాక్షన చిత్రంలో రవితేజ అయ్యప్ప స్వామి భక్తుడిగా కనిపించనున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడాయన పాత్రకి సంబంధించి మరో ఆసక్తికర వార్త వినిపిస్తోంది. దీంట్లో ఓ కీలక ఎపిసోడ్లో ఆయన మునుపెన్నడూ చేయని విభిన్నమైన గెటప్లో ఆశ్చర్యపరచనున్నట్లు సమాచారం. అది వయసు పైబడిన పాత్రగా ఉండే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సినిమా కోసం ఎంతో జనాదరణ పొందిన ꞉꞉విల్లాలి వీరుడు ఎక్కినాడు పల్లకి... అనే భక్తి పాటను రీమేక్ చేసినట్లు తెలిసింది. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమా ఈ ఏడాది చివర్లో థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

## సీన్ రివర్స్




సినిమా ఇండస్ట్రీలో కొన్ని కాంబినేషన్లకు తిరుగుండదు. అలాంటి ఒక క్రేజీ కాంబినేషనే.. మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్, డైరెక్టర్ జీతూ జోసెఫ్. వీరిద్దరి కలయికలో వచ్చిన దృశ్యం సిరీస్ సినిమాలు అందరికీ తెలుసు. ఆల్రెడీ వచ్చిన రెండు భాగాలు బాక్సాఫీస్ వద్ద విజయఢంకా మోగించడమే కాకుండా.. తెలుగులో విక్టరీ వెంకటేష్ హీరోగా రీమేక్ అయి ఇక్కడి ప్రేక్షకులను కూడా ఎంతగానో అలరించాయి. అయితే, ఇప్పుడు ఈ సిరీస్ నుండి వచ్చిన మోస్ట్ అవైటెడ్ మూవీ దృశ్యం-3 విషయంలో మేకర్స్ తీసుకున్న ఒకే ఒక్క నిర్ణయం టాలీవుడ్లో కోలుకోలేని దెబ్బ తీసింది. ఒకవైపు మలయాళంలో కలెక్షన్ల వర్షం కురిపిస్తున్న ఈ చిత్రం.. తెలుగులో మాత్రం ఎందుకు డిజాస్టర్ టాక్ను సొంతం చేసుకుంది. నిజానికి దృశ్యం-3 అనౌన్స్ అయినప్పటి నుంచే తెలుగు ఆడియన్స్లో భారీ అంచనాలు ఉన్నాయి.



# రెండో ట్రోఫీ ఎవరిదో

## ఐపిఎల్ ప్లే ఆఫ్ షురూ

ఐపీఎల్ 2026 సీజన్ క్లైమాక్స్కి చేరుకుంది. 70 మ్యాచుల లీగ్ స్టేజ్ నుంచి నాలుగు జట్లు, ప్లేఆఫ్స్కి అర్హత సాధించాయి. 14 మ్యాచుల్లో 9 మ్యాచులు గెలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ జట్లు.. నెట్ రన్ రేట్ ఆధారంగా మొదటి క్వాలిఫైయర్ మ్యాచ్ ఆడబోతున్నాయి. 14 మ్యాచుల్లో 9 విజయాలు అందుకున్నప్పటికీ సన్రైజర్స్ హైదరాబాద్ జట్టు.. నెట్ రన్ రేట్ తక్కువగా ఉండడంతో ఎలిమినేటర్ మ్యాచ్ ఆడనుంది. ఆఖరి లీగ్ మ్యాచ్లో ముంబై ఇండియన్స్పై గెలిచిన రాజస్థాన్ రాయల్స్, 16 పాయింట్లతో అన్యూహ్యంగా ప్లేఆఫ్స్లోకి ఎంట్రీ ఇచ్చింది.

ఏ మ్యాచ్ ఎప్పుడు, ఎక్కడ...

మే 26న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ మధ్య మొదటి క్వాలిఫైయర్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ని ధర్మశాలలోని హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది.

మే 27న సన్రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ కి న్యూఛండీఘర్లోని ముల్లాన్పూర్ మహారాజ యదవేంద్ర సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదిక ఇవ్వనుంది.

రెండో టైటిల్ కోసం వేట...

ఐపీఎల్ 2026 సీజన్ ప్లేఆఫ్స్కి అర్హత సాధించిన నాలుగు జట్లు కూడా ఇప్పటిదాకా ఒక్కో టైటిల్ గెలవడం విశేషం. టేబుల్ టాపర్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు, 2025 సీజన్లోనే మొట్టమొదటి టైటిల్ గెలిచింది. డిఫెండింగ్ ఛాంపియన్గా బరిలో దిగి, అంచనాలకు తగ్గట్టుగా రాణించి.. టేబుల్ టాపర్గా ప్లేఆఫ్స్కి దూసుకొచ్చింది రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు..

2022 సీజన్లో ఎంట్రీ ఇచ్చిన గుజరాత్ టైటాన్స్, హార్ధిక్ పాండ్యా కెప్టెన్సీలో మొదటి సీజన్లోనే టైటిల్ గెలిచింది. 2023 సీజన్లో ఫైనల్కి దూసుకెళ్లినా, చెన్నై సూపర్ కింగ్స్తో ఫైనల్ మ్యాచ్లో ఆఖరి ఓవర్ ఆఖరి బంతికి ఓడింది. ఆ తర్వాత హార్ధిక్ పాండ్యా, ముంబై ఇండియన్స్కి రావడం.. వరుసగా రెండు సీజన్లలో గుజరాత్ టైటాన్స్ ప్లేఆఫ్స్కి కూడా రాకపోవడం జరిగిపోయాయి.

ఏది గెలిచినా రెండోదే...

నెట్ రన్ రేట్ కారణంగా మూడో స్థానంలో ఉన్న సన్రైజర్స్ హైదరాబాద్ జట్టు, 2016లో ఐపీఎల్ టైటిల్ గెలిచింది. డేవిడ్ వార్నర్ కెప్టెన్సీలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుని ఓడించి, మొట్టమొదటి టైటిల్ కైవసం చేసుకుంది సన్రైజర్స్ హైదరాబాద్ జట్టు. 2018 సీజన్లో కేన్ విలియంసన్ కెప్టెన్సీలో ఫైనల్ ఆడిన సన్రైజర్స్ హైదరాబాద్, 2024 సీజన్లో ప్యాట్ కమ్మిన్స్ కెప్టెన్సీలో ఫైనల్ చేరింది. అయితే ఈ రెండు సీజన్లలో రన్నరప్తో సరిపెట్టుకుంది.

2008 సీజన్లో మొట్టమొదటి ఐపీఎల్ టైటిల్ విన్నర్గా నిలిచింది రాజస్థాన్ రాయల్స్. షేన్ వార్న్ కెప్టెన్సీలో 2008 టైటిల్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్, ఆ తర్వాత 2022 సీజన్లో ఫైనల్ చేరింది. సంజూ శాంసన్ కెప్టెన్సీలో ఫైనల్ చేరిన రాజస్థాన్ రాయల్స్ జట్టు, రన్నరప్ టైటిల్తో సరిపెట్టుకుంది.

దీంతో ప్లేఆఫ్స్ చేరిన నాలుగు జట్లలో ఏ జట్టు, ఐపీఎల్ 2026 ఛాంపియన్షిప్ గెలిచినా రెండో టైటిల్ని ఖాతాలో వేసుకుంటుంది.

# స్పోర్ట్స్ మెట్రో

# ఫ్రెంచ్ ఓపెన్లో తెలుగోడి సంచలనం!



ఫ్రెంచ్ ఓపెన్ 2026 గ్రాండ్స్లామ్ టోర్నీలో సరికొత్త సంచలనం నమోదైంది. పారిస్ వేదికగా జరుగుతున్న ఈ ప్రతిష్టాత్మక టోర్నీ తొలి రోజే.. ఏదో ఒక అద్భుతం చేస్తాడనుకున్న ఏడో సీడ్ టైలర్ ఫ్రిట్జ్కు ఊహించని షాక్ తగిలింది. అమెరికాకే చెందిన 21 ఏళ్ల భారత సంతతి యువ టెన్నిస్ ఆటగాడు నిశేష్ బసవరెడ్డి.. కోర్టు సుజాన్-లెంగులేన్పై జరిగిన హోరాహోరీ పోరులో ఫ్రిట్జ్ను 7-6(5), 7-6(5), 6-7(9), 6-1 తేడాతో మట్టికరిపించాడు. ఈ అద్భుత విజయంతో టెన్నిస్ ప్రపంచం మొత్తం ఇప్పుడు ఈ కుర్రాడి వైపే చూస్తోంది. పారిస్ మైదానంలో ప్రేక్షకులంతా నిశేష్ బసవరెడ్డి పేరును గట్టిగా నినదిస్తుండగా.. తన కెరీర్లోనే ఇది అతిపెద్ద విజయమని బసవరెడ్డి ఆనందం వ్యక్తం చేశాడు.

ఈ సంచలన విజయంతో ఒక్కసారిగా వెలుగులోకి వచ్చిన నిశేష్ బసవరెడ్డికి ఇండియాతో, ముఖ్యంగా తెలుగు రాష్ట్రంతో బలమైన బంధం ఉంది. నిశేష్ బసవరెడ్డి మే 2, 2005న కాలిఫోర్నియాలోని న్యూపోర్ట్ బీచ్లో జన్మించాడు. నిశేష్ తల్లిదండ్రులు మురళీకృష్ణ, సాయి ప్రసన్నలు ఆంధ్రప్రదేశ్లోని నెల్లూరు జిల్లాకు చెందినవారు. వారు 1999లోనే అమెరికాకు వలస వెళ్లారు. అమెరికాలో పుట్టి పెరిగినప్పటికీ.. భారతీయ మూలాలున్న ఈ యువ టెన్నిస్ స్టార్ను ప్రస్తుతం అమెరికన్ టెన్నిస్లో ఓ సరికొత్త ఆశాకిరణంగా, భావి తారగా అభివర్ణిస్తున్నారు.

నిశేష్ బసవరెడ్డి టెన్నిస్ ప్రయాణం జూనియర్ స్థాయి నుంచే ఎంతో అద్భుతంగా సాగింది. 2022లో అతను ఓజాన్ బారిస్తో జతకట్టి యూఎస్ ఓపెన్ పురుషుల డబుల్స్ టైటిల్ను గెలుచుకోవడం ద్వారా మొదటిసారి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆ తర్వాత స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలో రెండేళ్ల పాటు చదువుకుంటూనే తన టెన్నిస్ నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకున్నాడు. 2024 సీజన్ అతని కెరీర్లో ఓ మైలురాయిగా నిలిచింది. ఆ ఏడాది ఏటీపీ ఛాలెంజర్ టూర్లో రెండు టైటిళ్లు గెలవడంతో పాటు మరో నాలుగు టోర్నీలలో ఫైనల్స్కు చేరుకున్నాడు.

2024 సీజన్లో నిశేష్ బసవరెడ్డి 41-13 రికార్డుతో సంచలనం సృష్టించాడు. 1978 తర్వాత ఒకే సీజన్లో 40 కంటే ఎక్కువ చాలెంజర్ మ్యాచ్లు గెలిచిన మూడో అమెరికన్గా నిపేష్ బసవరెడ్డి అరుదైన రికార్డు సృష్టించాడు. ఈ అద్భుత ప్రదర్శనతో 2024 సెప్టెంబర్లో టాప్-200 ర్యాంకింగ్స్లోకి దూసుకొచ్చాడు. ఆపై నవంబర్లో ప్యూర్టో వల్లర్టా ఓపెన్ గెలిచిన తర్వాత తన కెరీర్ బెస్ట్ 139వ ర్యాంకును అందుకున్నాడు. ఆ తర్వాత అతను నెక్స్ట్ జనరేషన్ ఏటీపీ ఫైనల్స్కు అర్హత సాధించి, అక్కడ తన మొదటి ఏటీపీ స్థాయి విజయాన్ని నమోదు చేశాడు. ఈ అద్భుతమైన ప్రదర్శనల అనంతరం, డిసెంబర్ 2024లో నిశేష్ బసవరెడ్డి అధికారికంగా ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్గా మారాడు. ఈ ఏడాది (2026) ఆరంభంలో జరిగిన ప్రతిష్టాత్మక ఆస్ట్రేలియన్ ఓపెన్ ద్వారా అతను తన గ్రాండ్స్లామ్ కెరీర్ను ప్రారంభించాడు. విశేషమేమిటంటే.. తన మొదటి గ్రాండ్స్లామ్ మ్యాచ్లోనే అతను టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్ను ఎదుర్కొన్నాడు. ఇప్పుడు ఫ్రెంచ్ ఓపెన్ మెయిన్ డ్రాలో తొలిసారి అడుగుపెట్టి, ఏకంగా టాప్-10 ఆటగాడైన టైలర్ ఫ్రిట్జ్ను ఓడించి టెన్నిస్ ప్రపంచాన్ని షేక్ చేశాడు. రాబోయే రోజుల్లో ఈ తెలుగు మూలాలున్న కుర్రాడు మరిన్ని సంచలనాలు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.

Published, Printed, Edited and Owned by **DEVARAKONDA KALIDAS** Printed at DK Publications, 2-3-691/1/A, CPL Main Road, Amberpet, Hyderabad and Published at D.No.1-9-628/4, J.P.Residency, Vidyangar, Hyderabad - 44, **Editor: D.Kalidas, RNI.NO.68319/98, Post Regd.No. HSE/953/2014-16** Phone: 99126 14007, 040-27421007